శ్రీరస్తు.

మానినీమణి.

ఇది

పనప్పాకము - శ్రీనివాసాచార్యులు(బిఏ)గారిచే

రచితమైన పద్యకావ్యము.

శ్రీవైజయంతినుండి తత్పత్రికాధిపతుల యనుమతిచే

బునర్ముద్రితమైనది.

చెన్నపురి:

శ్రీవైజయంతిముద్రాశాలలో

ముద్రితము.

1897

వెల ౧ అణా.

శ్రీరస్తు.

మా ని నీ మ ణి.

ఇది

పనప్పాకము - శ్రీనివాసాచార్యులు(బిఏ)గారిచే

రచితమైన పద్యకావ్యము.

శ్రీవైజయంతినుండి తత్పత్రికాధిపతుల యనుమతిచేఁ

బునర్ముద్రితమైనది.

చెన్నపురి:

శ్రీవైజయంతిముద్రాశాలలో

ముద్రితము.

1897

వెల ౧ అణా.

శ్రీరస్తు.

మానినీమణి.

ఆ,వె. ఈ నగంబుపైన నెంతయుఁ దెగువనై
నిట్లు నిల్చి బయల నీక్షణంబు
నిలిపి యట్టె చూచి యులుకు నీ చెలువ యె
వ్వనికి సతియొ యేల పదరు నొక్కొ? 1

తే,గీ. తన్ను వెన్నాడు చిఱుతలఁ దలిరుబోణి
చూచి కంపించి మగుడఁ దాఁజూచు బయల
నకట! దుఃఖంబు మోమున నలముకొనఁగ;
నిట్టులాబాలురను గాంచి యేల యడలు? 2

క. ఆహా! కొండల నటియన్
బాహాటంబుగ నెగడెడు పటుభీకరమౌ
నాహవమును గని తానిటు
రాహువశగతశశి యన భ్రమందెడునొక్కొ? 3

తే,గీ. దీని కేఁక సందియంబేమి? తెల్లనైన
యల్లకేతనం బాకసమందుఁ బవన
చాలితంబుగా నెంతయు సంతసంబు
మోమునఁ జెలంగ నానందమునను జూచు. 4

క. అటుగాకది కన్నులపున్
దటుకునఁ గానఁబడనియెడఁ దల్లడమొందున్

గుటిలాలక, యదియేలొకో
కటకట ! యీ సతిమగఁడలకలనన్ గలఁడో ? 5

క. అట్టులె యుండం బోలును;
గట్టులకన్ వైరిసేనఁ గదనమునందున్
మట్టంగ వచ్చిన పతికిన్
గట్టఁడు లరు లేమి సేయఁ గడఁగెద నాకో. 6

క. అని యొసఁ బొగులుచు నాతని
ననిఁ జూడఁ దలంచి పడఁతి యట నిల్చునొకో ?
మనమున భయములు నిగుడఁగఁ
దనయుల బాధలఁ గనంగఁ దరుణికి నగునే ? 7

ఉ. తల్లి ! యిదేల మమ్ము నురుదారుణకంటకసంవృతాపనిన్
డిల్లపడంగఁ జేసెదవు, డిందెనె యక్కటికం బటంచు [illegible] -
ఫుల్లముఖాబ్జము ల్వనటఁ బొల్పుల పీడఁగఁ బల్కువారొ నా
నల్లనఁ దల్లిఁ గన్గొనుచు నక్కట ! కుందెద రల్ల బాలకుల్. ౮

ఆ, వె. చీర కొంగుఁ బట్టి చెలిమిమై నల్లన
లాగుబాలురఁ గని లలన చింత
గూరు నకట ! వారి కేరీతిఁ దెలియును
దల్లియెడఁదఁ గలుగు తల్లడంబు. 9

క. అరులదె పరుగిడువారలు,
కరమును మింటన్ ధ్వజమది కాంతుల నీనున్,
దరుణియు సంతస మెడఁదఁ గ
దొర మందస్మిత మలరఁగఁ దులుతునఁ జూచెన్. 10

తే.గీ. "అరులు పాఱిరి, నాప్రియుఁడు దురుజయంబు
నొందె, శ్రీనాథు కరుణచే నొనరె నేఁడె
నాకు మాంగల్యవిభవంబు, నాదుకుఱ్ఱ
లకును దమతండ్రి కౌఁగిలి లబ్ధ మయ్యె". 11

సీ. అని యాసతీమణి మనమునఁ దలపోసి మోదమాననమున మొలకలెత్తఁ
జిన్నికుఱ్ఱలఁ జూచి చెలువాఱుప్రీతి మైఁ గదియంగఁ జేయుచుఁ గౌఁగిలించి
హృదయంబుకరుణచే నెంతయుఁ గరఁగనోయనఁగన్నుఁగవబాష్పమలముకొనఁగ
గోటఁ గన్నీటిని మీటి పైఁటచెఱంగుచేఁ గన్నులఁ దుడిచి చెలిమి వెలయఁ
జతియలోఁ దననాథుని జాడ నెఱుఁగ
లేక కన్నులు విచ్చి యాలేమ నల్ల
దలను బరికించి పరికించి కలను విచ్చి
యునికిఁ గన్గొని పతిఁ జేర నున్నయెడను. 12

తే.గీ. కదనరంగంబు విడనాడి పదరి పాఱు
వైరివాహిని నొక్కఁడు భూరిబలుఁడు
పటుతరంబులౌ నారాచపటలి వింటఁ
గూర్చి యేయుచు నవివచ్చెఁ గొండదరికి. 13

క. మిలమిలమను కాంతు లడరఁ
బ్రళయాగ్నిచ్ఛటలఁ బోలి పటుతరతాపం
బలముఁగ దిశలన్ వచ్చెను
లలితాంగిదరికి ములుకులు లాఘవ మొనరన్. 14

ఉ. అక్కట! పుష్పముం దెగడు నందము మార్దవముం జెలంగఁ బెం
పెక్కిన యీ సతీమణికి నేగతి నిక్కటుమార్గణాళిచేఁ

జిక్కక నిల్వఁబోలు నిఁకఁ, జిన్నికుమారులఁ బ్రోచువారు లే
రిక్కడ,వీరిఁ గూల్చునొకొ యీములుకుంగములయ్యొ క్రూరతన్ ?15

క. అదె యా కాంతామణి ము
ల్కాదఁ దగులం బుడమిఁ దూలె;హిమకరనిభమౌ
వదనము తరుణికి వాఁడెను
హృదయమునందలి రుధిరము లెంతయు నుబ్బన్. 16.

క. పైఁటయు నెత్తుటఁ దడియఁగఁ
బాటలగంధికి నరుణిమ పాటిలె,నిసుఁగుల్
గాటపు వంతలఁ బొరయఁగ
మాటలులే కవనిఁ గూలె మానిని యకటా. 17

* * * * * *

ఆ, వె. అంత వైరిసేన నతిమతి జక్కాడి
పాఱఁదోలి ప్రియను బాలకులను
జూడఁ గోరి శౌర్యశోణితనేత్రుఁడొ
కండు తనబిడారుఁ గాంచ నేగె. 18

ఆ, వె. చెన్నుతఱిఁగి నిలిచియున్నట్టి డేరాను
గాంచి మేరలేని కళవళంబుఁ
జెంది దిగులుపూని కంది నల్లడలను
జూచి యెదుట నొక్కశూరుఁ గాంచి. 19

క. అను నాతఁడు “నాబాలురఁ
గొని నాప్రియ యెచ్చటఁ జనెఁ? గొందల మడరెన్
మనమున,నీకుం దెలిసిన
గొనకొని తెలుపవె?” యనంగఁ గూరిమి నతఁడున్. 20

తే,గీ. పలికె "నల్లదె చూపట్టు పర్వతంబు
మీఁదఁ గనుపట్టె నిప్పుడె మీఁపడంతి,
కాన నటఁ జూడఁ దగునయ్య గరిత"యంచు,
నంత నామాట విని యాతఁడగముఁ జేరి. 21

క. "ఏలాకో యీనగమున నిటు
బాలురఁ గూడికొని కరము బాధలుపడునో
వాలుంగంటి"యటంచును
జాలిం దూలుచుఁ బిలిచెను "జానా"యనుచున్. 22

తే,గీ. నిసుఁగు లాయెల్గు నాలించి నిలిచి జనకుఁ
జూడ నల్దెసలను గాంచి "యీడ నున్న
వారమయ్య రమ్మ"నుచును బల్కునులివు
వినుచు నయ్యెడఁ జేరెను వీరవరుఁడు. 23

క. అంతం బాలుర తండ్రిని
జెంతం గని నోటఁ గరముఁ జేర్చుచు "జనకా!
వంతలఁ బొరలుచుఁ దల్లియు
వింతగ నిందె నిదురించె విను"మని పలుకన్. 24

క. జల్లన నొడ లమ్మానిని
నల్లనఁ గని కండ్ల బాష్ప ములమఁగ నెంతే
నుల్లము చెదరఁగ నిలిచెను
మల్లడిగొను చింత నడలి నందుని పగిదిన్. 25

తే,గీ. అంత నొక్కింత తెలివొంది యవనిఁ గూలి
యున్న కనకాంగి దరిఁ జేరి యుస్సురనుచు

నెంతయును నెత్తుటను దోఁగి వంతఁగూర్చి
చెలియ వదనంబుఁ బోడఁగాంచి పలుకు నతఁడు. 26

చ. “చెలియరో! నన్నుఁ గాంచి కడుఁజెల్మిని బల్మిఁ గౌఁగిలించి నా
యలసటఁ దీర్తువంచు నెద నక్కట! యెన్నితిఁ గాని నిన్ను నీ
మలపయి నిట్లు ఖేదమున ప్రాన్పడి చూచెద నంచు నెన్న, నా
నలువ విధించెఁగా యిటులు నానొసటం గడునిర్దయాత్ముఁడై” 27

సీ. శీతాంశుకిరణాళిచేఁ దనచెలువంబుఁ దలఁగిన తమ్మిని బోలుచున్నొము
వాతాహతిం దూలి భూతలంబున నొఱఁగినతీఁగెఁ బోలిన వనితమేను
నిశితాసికృత్తమై నిగ్గులఁ బాసినచిగురులఁ బురడించు చెలువపెదవు
లతిమత్తసింధురవితతిచే నూడ్వంగఁబడుతూండ్ల సరిపోలు పడఁతి కేలుఁ
గాంచి చింతించి పలవించి కలవరించి
మలుకు నెదఁ జూచి చేఁజూచి తలఁకు దాఁచి
చివ్వనను దూసి మది గాసి చెలఁగ రోసి
బాలురం గాంచి శోకించి పలికె నిట్లు. 28

తే,గీ. “వరద! లోకైకరక్షక! వాసుదేవ!
భక్తజనఖేదపరిహారి! పార్థసచివ!
కరుణ యలరంగ నాదేవిఁ గావవయ్య
గరుడవాహన! శేషాహివరశయాన!” 29

తే,గీ. అనుచు శ్రీనాథుఁ జిత్తంబునందుఁ జేర్చి
పనవ, నొకబాలుఁ డాతనిపజ్జఁ జేరి
“తండ్రి! నిదురించుతల్లిని దగునె లేప
నిట్లు, నిదురవీడిన లేచు నింతయేల!” 30

క. అని పలుకఁగ నింకొక్కం
డనుఁ “దండ్రీ! యిదె కదలెడు నమ్మచరణముల్
కనుమా”యన నాతఁడు వం
తనడఁచి చూడఁగఁ బడంతితనువును గదలెన్. 31

తే,గీ. అంత నవ్వీరవరుఁడు దా ననుఁగుసుతుల
నుడుల నాలించి చింతలఁ గడపఁ దలఁచి
“శ్రీమనోహరు నెదఁ దాల్చి చెలఁగువారి
కకట! చింతలు దొట్టునే యనుచు” నెన్ని. 32

తే,గీ. లేచి పద్మాస్యఁ బరికించి లీల సరసి
రుహముపై నటించు నళినివహము నాఁగ
వదనమును గ్రమ్ముచికురాళిఁ బాణిఁ ద్రోచి
చుంచు దువ్వుచు నిట్లనె మించుకూర్మి. 33

క. “సకియా! కన్నులఁ దెఱచుచు
నిఁక నీ బాలురఁ గను; మెద నెంతయుఁ జింతన్
దుకతుక గ్రాఁగెదు నాకున్
వికసనమిడ వేల యింక వినవేల! చెలీ!” 34

ఉ. కన్నులఁ జూడవేల యిటు గాటపు వంతల డిల్లపోవు న
న్నన్నులమిన్న! బాలురిదె యార్తిని గుందెద రింక నైన వా
రి న్నయమారఁగాఁ దిగిచి రెక్కొనుకూరిమిఁ గౌఁగిలింపఁగా
నెన్న విదేల? యీములుకు నేమనఁ జాలుదు నిన్ను నొంచెనే. 35

చ. చెలియరో! నిన్నుఁ గూడి యిఁకఁ జెందఁగ నచ్చు ముదంబటంచు నే
నెలమిఁ దలంచి రానకట! యీ కటుమార్గణమిట్లు నీదు మే

నలయఁగ వక్షమందుఁ జొఱ నర్మిలి నాకముఁ జేరఁ గోరి యీ
కలఁతల నాకుఁ గూర్చితివె, గాటపు వంతల బాలు సేయఁగన్. 36

క. బాలా! నినుఁ బాసి పుడమి
నేలీల నసువులఁ దాల్చి యిఁక మనువాఁడన్ ?
బాలురు నిన్నుఁ దలంచుచుఁ
మాలఁగ నెట్లోర్తుఁ జూచి తూఁగెడుమదిలోన్ ! 37

ఉత్సాహ. బాల! వాఁడి యైన ములుకు-వక్షమందుఁ జొచ్చినన్
నీలమేఘవర్ణ వరదు-నెమ్మిఁ దలఁచినావొ! యీ
బాలుర నిటు వీడి యేగ-భావమెట్లు లోర్చెనే!
జాలిఁ గుందుమమ్ము వేగ-సారసాక్షి చూడుమా. 38

ఆ,వె. అనుచు నెడఁదఁ బొగిలి యలమినశోకంబు
వలనఁ బనవి పనవి పద్మదళము
లందుఁ గ్రాలెడు హిమబిందువులను బోలెఁ
గనులఁ గ్రమ్ముబాష్పకణము లురల. 39

తే,గీ. చెలియ మోమునఁ దనమోముఁ జేర్చి హృదయ
మగల వాపోవు నాతనియందు విజయ
సారథి కరుణించె; భళిర! భూరిశోక
కృశితభక్తుల వీడునే కేశవుండు 40

ఉ. చందురుఁ డంబరంబు విడి చయ్యన నేగిన భానుఁ డుప్పరం
బందుఁ జెలంగఁ బద్మములు హాళిగతిన్ వికసించులీల నా
సుందరి నేత్రముల్ దెఱచె శూరవరాఢ్యు వపుం గనంగ; నా
మందరధారిఁ జిత్తమున మానక కొల్చిన వంతలుండునే. 41

చ. వరదుని లోకరక్షకు నవార్య సుధీప్రదు నాశ్రితస్తవో
త్కరు నురుశౌర్యరంజితుని గామితదాయి ముకుందు మానిహృ
న్నిరతుని బాపదూరు సితనీరజనేత్రు రమామనోహరున్
నిరతముఁ గొల్చువారి కిల నెవ్వగ దొట్టునె భీతి గల్గునే. 42

తే,గీ. అంత నొకకొన్నినాళ్లకు నతివ తేఱు
కొనియె నావీరుఁ డెంతయుఁ గూర్మి శ్రీశుఁ
గొలువ, బుధుతల మదిలోన గుబ్బటిల్ల
ముదము, లిందిరానాధుఁడు పదయుఁ డగుట. 43

తే,గీ. మానినీమణి యనుకృతి నా నిశాట
గర్వపరిహారియైన శ్రీకాంతు కరుణ
చేత రచియించె నిట్టులు శ్రీనివాస
శర్మ సుకవివరేణ్యుల శరణు చొచ్చి. 44

క. బాలుం డీతఁడు పీనిని
బోలదె లాలింప నన్చు బుధులు ననున్ దా
మోలిన్ బ్రోవరె కరుణన్ ?
గోలన్ దిట్టఁ దగునొక్కొ కోవిదుల కెటన్ ! 45.

శ్రీరస్తు.

శివాజి

పనప్పాకము - శ్రీనివాసాచార్యులు (బి-ఏ) గారిచే

రచింపఁబడిన నూతన నాటకము.

వెల ౧౦ అణాలు.

పండితులయభిప్రాయములు.

ఆంధ్రభాషాసంజీవని పత్రికాధిపతులగు బ్రహ్మశ్రీ కొక్కొండ వేంకటరత్నము పంతులుగారిట్లు వ్రాయుచున్నారు:—

శివాజి నాటకము—ఇది, శ్రీమచ్చెన్నపురిలో నెలకొనియున్న వైజయంతీ ముద్రాశాలకును, వైజయంతీ నామక మాస పంచికకును, నధ్యక్షులై యున్న బ్ర॥ మ॥ పనప్పాకము-శ్రీనివాసాచార్యులు, బి. ఏ. గారిచే రచితము, ప్రకటితము, మఱి మాకుం బ్రేషితము. ఈగ్రంథంబుం బాగుగ నారసినారము. ఇందు నాందిగందవదివపద్యరత్నము ప్రస్తుత వస్తు బీజంబుగ ముద్రాలంకార ముద్రితమై బహ్వర్థగర్భనిర్భరంబుగం బరఁగుచుండుటవలన నెన్నిమాఱులు చదివినన్ స్వాదుఁ దనివిదీఱకున్నది. కావున దాని నిటనుదాహరింతుము.

" శా. శ్రీపత్నియందు నేర్పు మెయిఁ జిత్తము సంపలపోయు లేకయా
పాపమతుల్ సుయోధనసహస్రముఖుల్ దను నొట్టెఁ జూచినన్

గోపముడించిసర్వగుణగుంభితసన్నుతవిశ్వరూపమున్
దోఁపఁగఁజేసికౌరవులదుర్ణయమాఁపినకృష్ణుఁడోయితన్.”

అని యింతరసవంతముగ నీ నాటకగ్రంథము నంతయు రచియించిన యేతత్కృతికర్త ప్రౌఢకవి యయ్యును,

“ఆ, వె. కవియొచిఱుతవాఁడుఘననాటకసుముది
తాత్మలీరు, మేమొయల్పులైన
నటులమయ్యలార! నర్తిలిమావగు
తప్పులోర్చికనుఁడుపయదలిర్ప.”

అను నీపద్యంబు వ్రాయుటందలంప,

“శ్లో. క్వసూర్యప్రభవోవంశః క్వచాల్పవిషయామతిః
తితీర్షుందుస్తరంమోహాదుడుపేనాస్మిసాగరమ్.”

అను నీకాళిదాసకవీంద్రశ్లోకరత్నము జ్ఞప్తికివచ్చుచున్నది. పద్యశ్లోకములసచ్చరిత్ర మిట్టిదేకద?

పంచరత్నములు.

తే,గీ. ఖేచరోల్లాసమనుగద్యకృతినొసర్చెఁ
బద్యకృతినిసతీమణిభాసిలఁగను
జేసెనుశివాజినాటకమీసమయము
నందుఁగావించెశ్రీనివాసార్యుఁడౌర.

ఆ,వె కథయొవిరసమరయుఁగడురసాభాసంబు
గాను గానఁబడెడునైననీశి
వాజినాటకమునుబరఁగించెఁబనపోక
శ్రీనివాసకవివరిష్ఠుఁడుగద.

కం. ఈసరసుఁడు స్వాఖ్యాదిమ
ఘాసురవర్ణైక్యకలనఁ బట్టియొకో శివా
జీసన్నాటక మొనరిచె
నీసాయూరోహణమున నెగడుటనొక్కో.

ఉ. ఆపదఁ జెందియున్న యపుడైన స్వజాతిదిధర్మ మేదఁగా
నోపఁడు దాని నేదుకొను నుత్తముఁడంచని తెల్పు నుత్తమ
స్త్రీపతిగాఁగ నొక్కని వరించి మఱొక్కనిఁ బొంద దెందు నా
నీపరమార్థముం దెలుపు నీకృతి ధర్మనిరూపకంబుగా.

కం. పనపాకశ్రీనివాసా
ఖ్యనిఁ దత్కృతినిన్ శివాజిను సగుణఘనుఁ శ్రీ
జననితనుమగ్రప్రోచున్
దనువినుతించుటను బిల్వనాథుఁడుఁ బ్రీతిన్.

అని కృతిం బ్రశంసించుచుఁ గృతికర్తనాశీర్వదించుచున్నాము.
శివుఁడర్ధనారీశ్వరుఁడగుటనో, యీశివాజీనాటకము వెల యుభయరూపాఁగను.

బ్రహ్మశ్రీ వావిలాల-వాసుదేవశాస్త్రిలుగారిట్లు వ్రాయుచున్నారు:—

ఉ. ద్రావిడవిప్రసూతి బహుతత్త్వరతం దెలుఁగుం గ్రహించి వి
ద్యావరుఁడై కవీంద్రుఁడయి తంద్రికడం గురులొద్ద భక్తిదాం
శేవలిలంగ స్వాన్యనృపనీతివిశేషములందికొంచుఁ బు
ణ్యావహతీర్థమాడి విబుధాదృతుఁడౌ బలెవైజయంతిలో.

కం. అద్వైతిగురుండు విశి
ష్టాద్వైతిగురుండు సరిగ నానందింపన్
హృద్వీథి శైవవైష్ణవ
పద్వసజములాశ్రయించు ప్రతిభలుగంటే!

సీ. జగదీశసుభక్తసజ్జనశ్రీసభఁ బ్రసవనిలుపు నేతెంచినసుతుండి
యామ్నాయములు చనన్నాయములఁ గోనవాడపు నేకలిమిబలిమి
వైజయంతీరేఖ వైజయంతీరేఖఁ జెన్నొసంగెను నెనిచేతికలము
పవిత్రతేజ్యాలమలంచి ప్రతిస్పర్ధ్యజ్యతలు వెంచిపలు నేమిగాను గవులసగము
శోధితాంతఃకరణత, వయోఽధికుఁడని
పండితాన్వయమాత్రకబ్రాహ్మణుఁడని
చిత్రగతి నాదెసను మీకు మైత్రిపోసఁగె
శ్రీనివాసదయావాస శ్రీనివాస !

తే,గీ. తత్త్వమాగయ నేరకతగుదుమనుచు
ద్రవిడజనులు దెనుంగును దప్పవట్టి
నాంధ్రమునలంకరించినిఖ్యాతిఁ గాంచు
త్యాగరాజు మొదలి సాటిరితమరేకలను.

తే,గీ. శ్రావ్యపదమణికిహూమహాల్ సాయనతిను
మత్కృతులు పంపితిరిభవత్కృతములు
సరసపదనామృతము గ్రోలి సంతతమ్ము
దీవనలిదెదవాడఁ జిరంజీవులనుచు.

ఉ. గోఁపిడిమై మొగల్ పఫ్రుఁజాఁడూలిచి కోనలఁ బొంచి పొంగుతా
రేఁపఁగఁ గొండయొల్కునియ త్రిశ్వలఁ గూల్చి తదీయ సైన్యముల్
ప్రాపి దెస్వీయభూమికిశివాజి, శివాజి; తదూర్జితోన్నతుల్
రూపకరూపకంబుగ నిరూఢమొనర్చినకీర్తిగాంచితే.

ఉ. దిక్కటిసద్గుణంబుగను దీనులఁ బ్రోచు భవానియండమైఁ
జక్కని జోఁడు మాళులకుఁ జాలనివేశనులోఁగియుఁ గానదిం
ద్రెక్కనుమాత్రిధర్మమును ద్రెంపక మేల్వడిదేశసేటు నా
నిక్కపువస్తునారయఁ గనింప దెసంతసమొట్టివారికిన్.

తే.గీ. నాటివిస్తరమును బూర్ణనీతివన్ను
నాటమీఁదివారినిబుధులాదరింత్రు
పఠియుసర్వకళాశాల,మహితకీర్తి
నతనిపుస్తకనిన్నిత ప్రకటనజేసి.

M. R. Ry. SREEMAN D. KRISHNAMA CHARLU GARU,
President, *Sarasa Vinodini Sabha*, *Bellary*, writes— * * * I have gone through your beautiful Drama "Sivaji" with pleasure. Your father might have told you that I have myself dramatised the History of Sivaji. Our plots have nothing in common between them except the historical portion. Your progress from a prose writer to a poet and from a Poet to a Dramatist is very gratifying. * * *

బ్రహ్మశ్రీ కోలాచలం-శ్రీనివాసరావుగారిట్లు వ్రాయుచున్నారు:—

సీసమాలిక.

మహామహీయ స్మృతమహిమను మహిలోన వ్యాపింపఁజేయఁగాఁ బట్టుఁబట్టి
[illegible]రంగశేబను యవనుఁ డన్యమతంబు నామావశిష్టత నలియఁజేయ
మహారాష్ట్రమహీశులు మహానియమముఁ బూని వాని నిదండించి నసుగలోన
హిందూమతంబును బొందింపఁబనిఁబూని వెఱవారఁదురకలఁ దఱిమి పట్టి
కోటలు గట్టించి కోనకోకతరాతిని సొమ్ముసాధన కేగి పొంగుచుంబుఁ
జూపఁబంచిన సాహసులు యవనులు బట్టిరి, పట్టితో వానిఁ జెఱను
బెట్టిరియాశ్రితిఁ జెను కాలమరిగను దుటకోక నినమునఁ గోయఁ గాత్రి.
[illegible]ముసాపట్టిశాఁ బ్రమ్మఘ్ను మ్యతిఁ [illegible] తెలుపంబుఁ గలిగినాఁటి నివరించి
కళాత్రయముఁ గోరఁ "సతిశయియాసనినీచుఁగాదుగాద" నిసల్కఁగంబుకంత
కాముని బల్కఁగను వెఱగందుచుఁగ నజేని మోహాంపుఁ గడిమిఁ జూప
వాచన మాటలు పండింది నంచెను గాని సన్య స్త్రీనిఁ గలపుఁ బడయ్యెఁ

విస్మృతిఁ జెఱవీసు వెరవుఁ గొనూహించి భటులతోఁ బలికెను బ్రాహ్మణులకు
భోజనంబిడవలె నోజమీరఁగ వారి రప్పింపుఁడని చెప్పి యొప్పించి
ద్విజులను బిలిపించి తెలిపి రహస్యంబుగ గంపలో నాహారమంపిన యటుల
గొన్నితూరులు నేసి కుటిలవృత్తి వహించి పుత్రునితోఁ గూడఁ బోటికినుండి
కారాగృహము వీడి కడఁ జనెనీ వార్త పాదుషా విని మదిభయముఁ బూని
భటులను బంపెను బటుబాహుబలయుతధీరులశూరుల దిక్కు దిక్కు-
నిటు కొన్ని దినములు చటులాహవక్రీడ సలుపుచు యవనులఁ జంపి తుదను
దైవవశంబున దివికేగె నదివిని పాదుషా పట్టితాపంబుఁ జెంది
మూర్ఛిలి మఱి తేచి సునిఁగె దుఃఖాగ్నిని పడని నెవ్వనిఁ దానుబతికఁగోగ
నను మఁ బ్రతినవక్త్రైనాగడమిదియని యెవరెన్ని చెప్పిన శాంతము గాను
మది నెంచక శివాజి మహిమలు గొనియాడి రేపగల్లొయుంబుండ దైవవశత
భటులొక శిశువును బట్టి తెచ్చిరి వాని శంభాజి సుతుఁడని సంభ్రమించి
వాని పోషణ యందు వ్యసనంబు నేమఱి కన్నిగా బ్రదుకుమనె కన్నె
నను కథనంతయు నను వారమృదుపదవాక్యచమత్కృతి పసింకి నెక్క-
లాగున వర్ణించి లాలితంబుగ వ్రాసి చదువువారలకును జవ్వుఁబుట్టఁ

గీ. జేసి వాసిఁ గను చుఁ జెలిమి రెట్టింపఁగఁ
బొత్తమొకటి నాకుఁ బొత్తమలరఁ
బంపఁ జదివి నాదుభావంబుఁ దెలిపితి
నింగునుండి యిడితి నంపనముల.

శశిలేఖ.

శివాజి, (నాటకము.)

మహారాష్ట్రప్రభువగు శివాజినిగుఱించి హిందూదేశచరిత్రము లోనుండు
గొన్ని యంశములం బఠించి శ్రీమాన్ పనప్పాకము శ్రీనివాసాచార్యకవిగారు చేసా

టకమును సంతరించెను. ఈ బాలకవి యిదివఱకు కొన్ని వచనప్రబంధములు, కొన్ని పద్యకావ్యములను, వ్రాసి మనరాజధానిలోనుండు కవివర్యులచే సన్మానింపంబడియున్నారు. వచనరూపముగా వీరువ్రాసిన ఖేచరోల్లాసము, పద్యరూపముగవ్రాయంబడిన సతీమణి వీరిపాండిత్యమును, కవననైపుణ్యమును జెప్పక జెప్పుచున్నవి. మఱి యిపుడు నాటకమును వ్రాసిరి. ఈనాటకముయొక్క రచనను బట్టిచూడఁగా శ్రీనివాసాచార్యులవారి కవనమునకు వన్నె హెచ్చుచున్నదని రసికులకు విశదమగుననుటకు సందియంబులేదు. వేయుమాటలేల, యీ గ్రంథములను జూచునట్టిభాగ్యము మాకలవడినపుడు, మనయాంధ్రభాషకును, మనదేశమునకును మంచిదశవచ్చుచున్నదని నమ్మిహర్షించువారము. సింహము గర్భవాసమున సింగపుకొదమేగదా జన్మించును. అన్యథా సంభవించుట యీశ్వరసంకల్పమునకు విరుద్ధముకదా! కాఙ్గ్రెసు మహాసభ కగ్రాసనాధిపతిగ నుండుటకును గవర్నరు జనరల్‌గారిశాసన నిర్మాణసభకు మనరాజధాని తరఫున మెంబరుగనుండుటకును, నవద్వీపములోనుండు పండితగోష్ఠిచే 'విద్యావినోది' యని ఘనతం గనుటకును, దగిన హానరబిల్ రాయబహద్దర్ శ్రీమాఙ్ పనప్పాకము అనంతాచార్యవర్య పుత్రరత్నమునకిట్టి భాషాభిమానము, పాండిత్యము, గలుగుట యబ్బురంబె. ఈనాటకమును మేము పలుమరు చదివి యానందించితిము. కాళిదాసాది మహాకవులు వ్రాసిన గొప్పగ్రంథములను రసాభాసముచేసి, తర్జుమాచేయుటకంటె మన శ్రీనివాసాచార్యులవలె నూతన నాటకములను పాండిత్యముగలవారు వ్రాసి లోకోపకారులగుట శ్రేయము.

బ్రహ్మశ్రీ శృంగారకవి సర్వారాయఁడుగారిట్లు వ్రాయుచున్నారు:—

ఉ. వ్రాసితిగద్యపద్యములఁ గాలసతీమణి, ఖేచరో
ల్లాసముగద్యశక్తి వెలలంబొరఁగించితి, విష్ణునాటకం
బైసమసంహారఁజేసితి శివాజిచరిత్రము, శ్రీనివాస! నీ
కేసరిచెప్పనొప్పు? నిఁకనిక్కతనప్పునుసాక్షికావ్యతోఙ్.

మ. పదలాలిత్యము నర్థగౌరవము భావప్రక్రియల్ పాకసం
పదభాషాపటిమంబలంకరణశోభావ్యుత్పత్తిమాధుర్యముల్
రసలంబౌరసయుక్తియుం బొసఁగు నీదివ్యచ్ఛివాజీచరి
త్రపదంబుం గాన్యకుమారికాభరణపత్రప్రాయమైయొప్పరే.

M. R. Ry. P. RAMA RAYANINGARU, M.A. OF KALAHASTI WRITES :—

I thank you for sending me a copy of your *Sivajee.* Accept my warmest congratulations once again, for having distinguished yourself as the author of an interesting work.

Like your *Sateemani*, your *Sivajee* is a desirable departure from the ordinary run of the Telugu Literary productions. In this, I believe we have for the first time, a Telugu Historical Play, worth the name. And I am very glad to say, you have done in every way ample justice to the play.

M. R. Ry. K. AIYAR OF MADRAS WRITES :—

I had the good fortune to go through your recently published drama viz., "*Sivajee*". * *
In poetic diction, your drama is far superior to your own *Sateemani.* The conduct of Sivajee is highly acceptable and that of Neesa, the daughter of Aurangazeeb, admirable. On the whole your drama may be considered as a success. Please accept this stanza as a poor but sincere tribute to your merits.

ఉ. చేకొని వర్తమానకవిశేఖరచిత్తములర్థిగోర్తిన
పాకమునందు సత్కృతిఁ బ్రాయఁగ నేర్చు భవత్సుధీగుణా

ప్రకము శ్రీనివాసకవిభాగ్యమిఁకేమన ! నాట్యరంగమం
కృతియుం బ్రయోగమునకెక్కెనటంచు వచింతునమ్మికన్.

THE MADRAS STANDARD.

: congratulate Mr. P. Srinivasa Charlu B. A., on the he has so deservedly achieved on his second publi- * * * The present work "Sivaji," an historical drama nplete delineation in Telugu of the life of an Indian of historical fame. Though in verse the style adopted c in the running with the Telugu literature of the t day. The whole plot is nicely divided into different each depicting a separate subject. The little book rofitably be introduced into schools and colleges as a co-book. The binding is neat and fully oriental in appearance, in a way suggesting the contents within.

బ్రహ్మశ్రీ వడ్డాది-సుబ్బారాయఁడుగారిట్లు వ్రాయుచున్నారు.

ఉ. వందనమాచరింతు మఘవప్రచితంబు శివాజినందితిన్
డెందము సంతసంపడఁ బఠించుటచేనది తేనెతుంపురుల్
చిందెడు తేటమాటలను చిందెడునీకృతి పాఠశాలలం
దిందుకళావతంసుకృప నెప్పుడు నాట్యమునర్పఁగావుతన్.

మఱియు.

" సీ. చేఁజాచియంచలఁ జెలిమిమైదరిఁజేర్చియింతిమోముట్రిప్పియేలతోల
నెలుఁగిచ్చిపికముల నెలమిరానిచ్చిరామలఁబిల్చియుట్టులుమలఁప నేల

మోముఁజూపినపచ్చమురిపంపుఁదేఁటులముక్కునఁగినిసివుత్తెదేల
తియ్యనిమాటలకొయ్యవచ్చినచిల్కవలపుఁబైఁటవిడిల్చికలనేల
కలికియీజాడరాజహంసలుఁబికములు
మధుకరశుకంబులివెవచ్చిమనికితపడి
నిన్నుఁగన్గొనిమగిడెడి; నెమ్మిగనుచు
వీనిలాలించిమురియవువింతగాదె."

ఇత్యాది రసవత్పద్యంబులును నింకను నిందుం గానవచ్చెడు గర్భిత్వాది విశేషంబులుం బరికింప మీకృతివిషయమున నాకు స్ఫురియించిన చాటువొక్కటి యీక్రిందం బొందుపఱిచి విరమించుచున్నాఁడను.

చాటుపద్యము.

"ఉ. ఎన్నఁడు నేరిచెం బెళుకులీ చెలికన్నులు కాఱుకమ్ముల
న్నన్నకురుల్ పిఱుందుమబటు వై పటువై ఖరిగైకొ నెంగదే
మొన్నగదమ్మపిన్న మొనచొల్కులు నేఁడిదెముద్దరాలి లేఁ
జన్నులుగొప్పలై పయిఁటసందునదాఁగిలిమూఁతి[illegible]దెడున్."

బ్రహ్మశ్రీ శలపాక-వేంకటసూర్యప్రకాశప్రధానిగారిట్లు వ్రాయుచున్నారు:—

సీ. ఒకచోటఁగరుణారసోజ్జ్వలస్థానమైయొకచక్కిశృంగారమొలుకునదయి
యొకవంకవీరరసోదంచితంబయియొకయోరరౌద్రరసకలితమయి
యొకదిక్కునభయానకపూరితంబయియొకదెసశోకరసోదితమయి
యొకతావునందుగర్భకవిత్వఖనియయియొకమూలబంధవృత్తకరమయి
యంతటనుసులభార్థపదాంచితమయి
పాఠకజనోత్కరాహ్లాదపథమునగుచుఁ
జనుఁబనప్పాకశ్రీనివాసరచితమయి
తేటఁగనుశివాజీయనెడునాటకంబు.

STREEDHARMABODHINI

BY

MALLADY SURYANARAYANA SASTRI,

Telugu Pandit. Board High School, Amalapur.

FOR THE USE OF GIRLS

OF THE 2ND, 3RD AND 4TH STANDARDS.

COCANADA:

PRINTED BY THE PROPRIETOR P. BRAHMANANDA ROW AT THE SUJANARANJANI PRESS AND PUBLISHED BY THE AUTHOR. 1904.

శ్రీరస్తు.

స్త్రీధర్మబోధిని.

ఇది

అమలాపురము బోర్డు హైస్కూలు ఆంధ్రోపాధ్యాయుఁడగు

మల్లాది సూర్యనారాయణ శాస్త్రిచే రచింపఁబడి

కాకినాడ:

సుజనరంజనీ ముద్రాక్షరశాలయందు ముద్రింపఁబడి ప్రకటింపఁబడియె.

1904.

శ్రీమత్పరదేవతాయైనమః.

స్త్రీ ధర్మబోధిని.

2వ తరగతి పద్యములు.

క॥ శ్రీరమణీమణి సిరినిడు
భారతి విద్యలనొసంగుఁ బార్వతివిద్యా
ధీరుని వరు సౌభాగ్యము
గారాబముచేతఁ జదువుకన్నెలకొసఁగున్॥ 1

స్త్రీలకు విద్యరామి నష్టములు.

గీ॥ కొందఱెఱుఁగనివారలు క్రూరబుద్ధి
బాలికలఁ బాఠశాలలఁ బనుపఁ దగదు
ఊళ్ళనేలున లేక యుద్యోగములను
జేయునాయంచు వాదంబు సేయుచుంద్రు॥ 2

గీ॥ కానియుపయోగములు పెక్కుగలవు బాలి
కలకుఁ జదువున నిప్పటికాలమునకుఁ
దగినరీతిని ధర్మంబుదాటరాక
చెప్పెదనుగొన్ని పండితుల్ చిత్తగింప॥ 3

---

1. శ్రీరమణీమణి = లక్ష్మీదేవి, సిరిన్ = సంపత్తును, భారతి = సరస్వతి, పార్వతి = గౌరి, విద్యాధీరుని = చదువునందుఁ దెలివిగలవానిని, వరున్ = మగనిని, సౌభాగ్యము = సుభగత్వము, ఒసఁగున్ = ఇచ్చును. 2. క్రూరబుద్ధిన్ = చెడుబుద్ధిచే, పనుపఁదగదు = పంపఁగూడదు, వాదంబు = సంభాషణము, 3. ఉపయోగములు = లాభములు, ధర్మంబు = న్యాయము,

గీ॥ తల్లికడుపునఁ బుట్టినతఱిని బాలి
కలకు బాలురకును నేమికలదు భేద
మెదుగుకొలఁదిని మగవారి కెఱుక హెచ్చుఁ
గాంతలకు హెచ్చదేమగుఁ గారణంబు॥ 4

గీ॥ తలఁప మగవారిబుద్ధియు దాతచేత
మెలఁగు ధనమట్లు పలుతెఱంగుల మెఱుంగుఁ
బొలఁతులమతియుఁ బాతులోఁ బూడ్పఁబడిన
లోభిధన మట్లు గతిలేక లోననణఁగు॥ 5

గీ॥ ఒకటి రెండని పదిదాఁక నోలిఁ గొలత
గొలుచునప్పుడు లెక్కించి కొఱఁతవడిన
యంకెలెఱుఁగక పదిమీఁద నాఱు రెండు
పమలనందగు పడఁతు లిప్పటికిఁ గలరు॥ 6

గీ॥ పడఁతులందఱు నొకచోటఁ గుడిచి కూరు
చుండి యేవైనగొడవల నుబుసుపోక
పెట్టికొనుదురు గాని యేపట్టునందు
దైవభక్తిసలుపంగఁ దలఁపుగొనరు॥ 7

---

4. తఱిని=కాలమందు, ఎఱుక=తెలివి, కాంతలకు=స్త్రీలకు, కారణంబు=హేతువు. 5. దాతచేతన్=దానముచేయువానిచేతిలో, పలు తెఱంగులన్=పెక్కువిధములుగా, మెఱుంగున్=ప్రకాశించును, పొలఁతులమతి=స్త్రీలబుద్ధి, గతి=దిక్కు. 6. ఓలిన్=క్రమముగా, కొఱఁత వడిన=మిగిలిన, 7. కుడిచి=తిని, ఉబుసుపోక=తోచక, సలుపంగన్=చేయుటకు, తలఁపు=ఊహను, కొనరు=గ్రహింపరు.

గీ॥ చదువురానట్టి భార్యలు చదువుకొన్న
భర్తలనుగూడియుండుట వల్ల బెరుగు
గలిపినవిధంబుగానుండుఁ గాదె పొత్తు
గలియకద్దానమనములఁ గలఁతపుట్టు॥ 8

గీ॥ ఎవతెయో యొర్తుతక్క నీయుర్వియందుఁ
నెఱచుగా విద్య నెఱుఁగని తరుణులెల్ల
నింటిశుచి మేనుశుచియును నెఱుఁగరారు
కయ్యమనఁ గాలుద్రవ్వంగఁ గడఁగుచుండ్రు॥ 9

గీ॥ ఇన్నిటికిఁ గారణముచూడ నింతులకును
జదువునేర్పకపోవుట గదయటంచుఁ
దలఁచి తమబాలికలకు విద్యలను నేర్ప
వలయుఁదప్పక జ్ఞానంబు కలుగువారు॥ 10

—* స్త్రీవిద్యానిర్వచనము, దానివలని లాభములు. *—

గీ॥ రమణులకు భారతాదిపురాణములు చ
దువఁగఁ దగినవి యనివ్యాసకవి వచించెఁ
దెలివిఁ బతిభక్తి వినయంబుఁ దెచ్చువిద్య
గాన బాలికలకు విద్య గఱపవలయు॥ 11

---

8. పొత్తు=స్నేహము, అద్దానన్=దానిచే, మనములన్=మనస్సులందు, కలత=విరోధము, 9. ఉర్వి=భూమి, తరుణులు=స్త్రీలు, మేను=దేహము, కడఁగుచుండ్రు=ప్రయత్నింతురు. 10. ఇంతులు=స్త్రీలు, 11. రమణులకు=ఆడువారికి, కఱపవలయున్=నేర్పవలయును.

గీ॥ మానుషీజన్మ మెత్తియు మంచిచెడ్డ
లెఱుఁగకజ్ఞానమనునూతనీఁదిపైకిఁ
దీయుభగవంతుఁడను మాటదెలియకండె
సమసిపోవుట చదువులోపమునఁగాదె॥ 12

గీ॥ పుట్టిరేబొడ్డునన్ మణిపెట్టికొనుచుఁ
బురుషులట్లాడువారలు పుట్టలేదె
చదువుపతికెని సహజమై సతికిఁగాదె
వారుమాత్రము నరజాతివారుగారె॥ 13

గీ॥ విద్యయన జ్ఞానమేకద విద్యలేమిఁ
బశువులేకద విద్యకుఁ బడఁతులేమి
నోచరే నేర్చుకొనుటకు నోరులేదె
కానఁ జదివింపుఁడీ స్త్రీలఁ గరుణతోడ॥ 14

గీ॥ విద్యనేర్చిన వనితలు విభునిమనముఁ
దెలిసివర్తింతు రతనియాజ్ఞలకు నొదిగి
యుందురదిగాక జంతువులందుఁ గరుణ
గలిగియుందురు జ్ఞానంబుగలిగియునికి॥ 15

12, మానుషీజన్మకు = ఆడుపుట్టుక. అజ్ఞానమనునూతన్ = తెలియకపోవుటయను నూతిలో, సమసిపోవుట = చచ్చిపోవుట. 13. పుట్టిరే = పుట్టినారా? నరునకు = మనుష్యునకు, సహజము = తోడఁబుట్టినది, సతికి = ఆడుదానికి. 14. లేమిన్ = లేకపోవుటచే, పశువులు = మృగములు, కరుణతోడన్ = దయతో, 15. వనితలు = స్త్రీలు, విభునిమనము = మగనిమనస్సు, ఆజ్ఞలకు = శెలవులకు, కలిగియునికిన్ = కలిగియుండుటచే.

గీ॥ చదువునేర్చినవనిత సంసారమీఁది
కొమను దనయంత నేమియుఁ గొఱఁతలేక
కష్టపడి తెచ్చు మగవాఁడు కష్టములను
మఱవఁగరిగించు మనసు సంభాషణమున॥ 16

గీ॥ నీతికినిబుట్టినిల్లగు నిఖిలధర్మ
ములకుసాధనమగు దానమునకు వెనుకఁ
దీయకుండును దయకునుద్దీపకమగుఁ
జదువుకొనినట్టి భామినీజనముదలఁప॥ 17

గీ॥ ఇంటఁదమచిన్నపిల్లల కెలమిఁజదువు
నేర్పుదురు దైవభక్తియు నీతిగలిగి
తీరువేళలఁగూర్చుండి దేనినైనఁ
జదువుకొనుదురు చిత్తంబు సంతసింప॥ 18

మాతృభక్తి.

గీ॥ తొమ్మిదినెలలుమోసి భారమ్ముగాఁగ
గర్భమున సూతివేదనఁ గష్టపడుచుఁ
గని పునర్జన్మమెత్తిన కరణినుండు
తల్లినతిభక్తితో మదిఁదలఁపవలయు॥ 19

---

16. కొఱఁత = లోపము, కష్టములను = దుఃఖములను, సంభాషణమునన్ = మాటలాడుటచే. 17. నిఖిలధర్మములకు = అన్నిధర్మములకు, ఉద్దీపకము = ప్రకాశింపఁజేయునది, భామినీజనము = ఆడువారు. 18. ఎలమిన్ = ప్రేమతో, చిత్తంబు = మనస్సు, సంతసింపన్ = ఆనందించునట్లు. 19 భారమ్ము = బరువు, గర్భము = కడుపు, సూతివేదనన్ = కనునట్టికష్టముచే, పునర్జన్మము = తిరిగి పుట్టుక.

గీ॥ బోరగిలఁబడు నెపుడునవ్వునుబారలును
బాకు నడచును బలుగెత్తుఁ బలుక నేర్చు
ననుచుమనకభివృద్ధి నే యరయుచుండు
తల్లికంటెను దేవత తలఁపలేదు॥ 20

గీ॥ ఆవుపాలెన్ని పోసిన నగ్నియాజ్య
మట్లుహరియించు తనయుదరాగ్నిఁ బాలు
గుడిపితగ్గించి నిద్రపోఁగొట్టునట్టి
తల్లినతిభక్తితో మదిఁదలఁపవలయు॥ 21

గీ॥ పాకుచుండెడుతఱి భూమిపైని దప్ప
టడుగులిడు నెడ మాటలనాడునపుడు
తన్నుఁగౌఁగిటఁజేర్చి సంతసముతోడ
ముద్దులిడి పెంచుతల్లికి మ్రొక్కవలయు॥ 22

గీ॥ ముట్టుకొనుటకు భయమును బుట్టఁజేయు
పసితనంబున నుండినబాలనెన్ని
యెన్ని బాములఁ బడిపెంచె నెవ్వఁడెఱుఁగుఁ
దల్లికష్టంబు తల్లికే తెల్లమగును॥ 23

ఆ॥ ఓర్వలేనివా రలుండినఁబొరుగున
కెప్పుడేగనీక యింటనుంచి

---

20 అభివృద్ధిన్=పెంపును, ఆయుస్సు=ఆయుర్దాయము, ఆజ్యము=నేయి, ఉదరాగ్నిన్=కడుపుచిచ్చును. అతిభక్తి=మిక్కిలిస్నేహముతో, 22 ఇడునెడన్=పెట్టుసమయమందు, కౌఁగిటన్=భుజములమధ్యమందు. 23 పసితనంబునన్=చిన్నతనమందు, ఎన్నిబాములన్=ఎన్నికష్టములను, తెల్లము=స్పష్టము,

కొనుచు నంగరక్షలను జేయుచుండెడు
తల్లి భక్తితోడఁ దలఁపవలయు॥ 24

గీ॥ నీళ్ళుపోసిచుక్క నెమ్మొగమ్మున దిద్ది
కండ్లఁబెట్టి కాటుకయును జిక్కు
వడినపాపిడి విడఁబఱచితినంగ నే
దేనిఁబెట్టు తల్లి కెఱఁగవలయు॥ 25

గీ॥ అత్తయింటికి నేగినయపుడు పనులు
సేయకయ తప్పదిపుడేల చేయుటయని
యచ్చటిది పెట్టు మిచ్చటననుచుఁ జెప్ప
రానితల్లిని భక్తితోఁ గానవలయు॥ 26

గీ॥ పండుగయటంచు నిలువకనుండు మధుప
దార్థములఁ జేసి మెప్పుచు తడవుకొనక
వచ్చుపండుగ వఱకును వానిఁ గూర్మిఁ
బెట్టుతల్లికి సరివారు పృథివి లేరు॥ 27

గీ॥ చిన్నఁదనమును నదిదరిఁ జేర నావ
గడియగడియకు వచ్చురోగముల క్షాప
ధంబు సర్వము నోర్వంగ ధాత్రి కన్న
తల్లి యామెను వర్ణింప ధాత తగునె॥ 28

---

24 ఓర్వలేనివారలు = సహించలేనివారు, ఏగనీక = వెళ్ళనీయక, అంగరక్షలను = శరీరసంరక్షణములను, 25 నెమ్మొగమ్మునన్ = ముద్దుమొగమునందు, పాపిడి = కేశమధ్యము, ఎఱఁగవలయునన్ = నమస్కరింపవలయును, 26 అచ్చటిది = అక్కడనుండువస్తువు, కానవలయున్ = చూడవలయును, 27 మధుపదార్థములను = తియ్యనివస్తులను, కూర్మిన్ = ప్రేమతో, సరివారు = సమానులు, పృథివిన్ = భూమిలో, 28 నదిదరిన్ = ఏటియొద్దను, నావ = పడవ, ధాత్రి = పుడమి, వర్ణింపన్ = పొగడఁగా, ధాత = బ్రహ్మ.

గీ॥ తెలివిలేనట్టివారలు దేవతయని
వేఱె కలదందురదిచూడ వెఱ్ఱితనము
ఎల్లవేదంబులును జెప్పఁ దల్లికంటె
వేఱెదేవత లేదని వేయినోళ్ల॥ 29

గీ॥ మాటలాడుచునుండెడు నాటనుండి
నిజవచంబులుపలుకుట నేర్పుచుండి
నడకవచ్చుచునుండెడు నాటనుండి
మంచినడతను నేర్పెడు మాత మాత॥ 30

గీ॥ పుత్రి యెప్పుడు నాయింటఁ బుట్టుదాని
మొగమునరయుదు నెప్పుడు ముద్దుపెట్టి
కొనుమనని చాలఁదపియించి కనియుఁగష్ట
పడుచుఁ బెంచినతండ్రి దైవంబు మనకు॥ 31

గీ॥ కాళ్లగజ్జెలు మ్రోయంగ ఘలుఘలుమని
తప్పటడుగులు పెట్టెడు తనన్నుఁ జూచి
తనివి దీరంగఁ గౌఁగిటఁ దార్చునట్టి
తండ్రినే దైవమని నమ్మఁదగును జుమ్మి॥ 32

గీ॥ ఏమికోరిన నద్దాని నిచ్చి తనకు
నేవిధంబైన కొఱంత రానీయకుండ
నెప్పుడును దన్నుఁ గంటికి ఱెప్పవోలెఁ
గాచుతండ్రిని భక్తితోఁ గాంచవలయు॥ 33

29 అది=ఆసంగతి, దేవత=దేవి, 30 నిజవచంబులు=నిజమైనమాటలు 31 పుత్రి=కూతురు, అరయుదుఁ=చూచెదను, 32 తనివి=తృప్తి, తార్చునట్టి=చేర్చునట్టి, 33 అద్దానిన్=ఆవస్తువును, కొఱంత=లోపము, కాచుతండ్రిని=కాపాడుజనకుని,

గీ॥ తనకునై దేండ్లు వచ్చినతరిని బాల
శాలకుం బంపిచదివించి సకలధర్మ
ములను నేర్పించి చదివినకొలఁది సంత
సంబునొందెడు తండ్రిదైవంబుగాదె॥ 34

గీ॥ తనకుఁబెండిలి సేయంగఁ దలఁచిమంచి
యల్లుఁడెక్కడ దొరకునోయనుచుఁదల్ల
డిల్లి పెక్కండ్రవరులను నెల్లయూళ్లు
లందుఁజూచుచుఁ దుదకొక్కయతని వెదకి॥ 35

గీ॥ కులముమంచిది చదువునుగలదుచిన్నఁ
దనము చక్కనిరూపంబు ధనముగలుగు
ననితలంచుచు బంధులయాజ్ఞ వడసి
పిల్లసుఖపడు ననుచును బ్రీతితోడ॥ 36

గీ॥ ధర్మవిహితంపుశుభముహూర్తంబునందు
నుభయలోకంబులం గీర్తినొందఁదలఁచి
తన్నునాతనిచేతిలో దారవోయు
తండ్రినేదైవమనినమ్మఁదగునుజుమ్మి॥ 37

గీ॥ అమ్మ! పాడుముపాట పద్యంబుచదువు
మనుచుఁజదివించి చెవులార వినుచునమ్మృత

---

34 సకల ధర్మములను = ఎల్ల న్యాయము లను, దైవంబు = దేవుఁడు. 35 పెండిలి = వివాహము, తల్లడిల్లి = పరితపించి, ఊళులందున్ = గ్రామములందు, తుదకున్ = చిట్టచివరకు, 36 కులము = వంశము, బంధులయాజ్ఞ = చుట్టముల సెలవు, ప్రీతితోడన్ = అనురాగముతో 37 ధర్మవిహి......ర్తంబునందున్ = శాస్త్రమందుఁ జెప్పఁబడిన మంచివేళను, ఉభయలోకంబులన్ = రెండులోకములందు, కీర్తిన్ = యశస్సును,

మపుడు త్రాగినరీతిగా నాత్మసంత
సంబు నొందెడు తండ్రి రక్షకుఁడుగాఁడె॥ 38

గీ॥ పిల్ల కించుక మేనున వేఁడి పుట్టె
ననుచు మందిచ్చి కుదిరెడు నంతవఱకు
నిదుర నన్నంబు నెఱుఁగక బెదరుచుండు
తండ్రికిన్ దైవమునకు భేదంబు గలదె॥ 39

గీ॥ తన్నుఁ గని పెంచి బుద్ధి విద్యలను జెప్పి
పెండ్లి గావించి సుతునిఁగాఁ బ్రీతిఁ జూచి
యత్త వారి గృహంబున కనుపఁ గరుణ
రసము గను తండ్రి ఋణము దీర్పంగఁ దరమె॥ 40

※ సోదరుల యెడ భక్త్యనురాగములు. ※

గీ॥ తమ్ములన్నలు గలుగుట తనదు పెండ్లి
కగు నిషేధంబు లేకుంట యయ్యె నట్టి
వారి యెడ ననురాగంబు భక్తి పొసఁగ
బాలచూచుచు నుండంగ వలయుఁ జుమ్మి॥ 41

గీ॥ తండ్రి తరువాతఁ దండ్రి యంతటి దయాళుఁ
డనఁగఁ దగు నన్న తనకేమియును గొఱంత
చెందరానీక రక్షణ సేయు నతనిఁ
దరుణి కడు భక్తితో మదిఁ దలఁపవలయు॥ 42

38 అమృతము = సుధ, ఆత్మన్ = మనస్సులో, రక్షకుఁడు = కాపాడువాఁడు. 39 ఇంచుక = కొంచెము, మేనునన్ = దేహమందు, 40 బుద్ధివిద్యలను = జ్ఞానమును, చదువును, సుతునిఁగాన్ = కొడుకుగా, కరుణారసము = విచారమును, ఋణము = అప్పు, 41 నిషేధంబు = తప్పు, పొసఁగన్ = ఒప్పునట్లు, 42 దయాళుఁడు = దయగలవాఁడు, తగునన్న = తగునట్టిసోదరుఁడు, రక్షణసేయున్ = కాపాడును.

గీ॥ భ్రాతలుం దమకెంతగా భాగ్యమబ్బ
నంతయను రాగమునఁ దన్నునరయుచుందు
రట్లుగావున నాఁడుదియన్నలందుఁ
దమ్ములందును బ్రేమతోఁ దరలవలయు॥ 43

గీ॥ తోఁడఁబుట్టువులను జెందనాఁడఁబోక
కలసిమెలసి ప్రవర్తింపవలయు నెప్డు
పథికులకునీడపోలికఁ బరగుఁదోడు
తోఁడునీడయె యనునట్టి పాడివినమె॥ 44

గీ॥ ఎందఱైనను జెలికత్తెలెందఱైన
బంధుగులు నక్కసెల్లెండ్రపాటిగారు
కలరుబంధుగు లెల్లచోటులను గాని
తోఁడఁబుట్టినవారట్లుచూడ రారు॥ 45

గీ॥ ఒక్కకడుపున జనియించి యొకతెపాలు
ద్రావి యొక్కతెచేఁ బెంపుఁదగిలి యొక్క
కంచమునఁ గూడుగుడిచి యైక్యంబువడయు
సోదరులప్రేమకుం దరిచూడ లేదు॥ 46

43 భ్రాతలు = అన్నదమ్ములు, భాగ్యము = సంపత్తు, తరలవలయున్ = నడుచుకొనవలెను, 44 తోఁడఁబుట్టువులను = అక్కసెల్లెండ్రను, పథికులకున్ = బాటసారులకు, తోఁడు = సహాయము, పాడి = న్యాయము, 45 బంధుగులు = చుట్టములు, 46 జనియించి = పుట్టి, త్రావి = త్రాగి, ఒక్కతచేన్ = ఒక్కతల్లిచే, ఐక్యంబు = ఒక్కటియగునట్టి ప్రేమను, దరి = అంతము, పెంపు = వృద్ధిని.

గీ॥ ఏటికొకసారి పుట్టినయింటికేగు
దెంచి మనసారఁ గౌఁగిలి చేర్చికొనుచు
వెళ్లువరకాత్మసంగతి వెడలఁబోసి
కొనెడుతోఁబుట్టువులప్రేమ ఘనముగాదె॥ 47

గీ॥ ఒకతె సిరిసంపదలకు మహోత్సవంబు
వడయునొక్కతె యొకతె లోపములకొకతె
గుందుమనమున నహహా యీగుణము లెల్ల
వారికేచెల్లెడున్ బెఱవారికగునె॥

గీ॥ వినుఁడు రెండవతరగతి పిల్లలార!
భక్తితో మీరు గురువుల పల్కులు విని
చదువుఁడీనీతిపద్యముల్ సదమలమతిఁ
దెలివి, వినయంబు విద్యయుఁ దేజరిల్ల॥ 49

గీ॥ చదువులేమిని నష్టంబు చదువువలన
ఫలము మాతాపితలభక్తి భ్రాతృభక్తి
సోదరీప్రేమయును గల సుదతినీతి
వ్రాసె మల్లాది సూర్యనారాయణకవి॥ 50

---

47 ఏటికిన్ = సంవత్సరమునకు, ఏగుదెంచి = వచ్చి, మనసారన్ = తనివిదీర, ఆత్మసంగతి = తమవృత్తాంతములను, వెడలఁబోసికొనెడు = చెప్పుకొనునట్టి, ఘనము = గొప్పది, 48 మహోత్సవంబు = గొప్పసంతోషము, పడయున్ = పొందును, కుందున్ = విచారించును, పెఱవారికిన్ = ఇతరులకు, 49 సదమలమతిన్ = నిర్మలమైనబుద్ధితో, వినయంబు = అణఁకువ, తేజరిల్లున్ = ప్రకాశించును 50 సోదరీప్రేమ = తోఁబుట్టువులయందు ననురాగము, సుదతినీతి = స్త్రీనీతి.

శ్రీమత్పరదేవతాయైనమః.

స్త్రీ ధర్మబోధిని.

3 వ తరగతి పద్యములు.

పతిభక్తి.

క॥ పతియే గురుఁడును దైవము
పతియే కాపాడువాఁడు పతియే గతియౌఁ
బతియే సర్వంబు నగుఁ
బతియే ముదమిచ్చువాఁడు పడఁతుల కిలలోన్॥ 1

గీ॥ మగువ కెందఱు బంధువుల్ మగనికంటెఁ
జూడఁదరు వారి వారలు సుమ్మి భర్త
యనఁగఁ బోషించువాఁడని యర్థము మదిఁ
దలఁచి యాతని సేవింపవలయుఁ జుమ్మి॥ 2

గీ॥ కలిమిగలవాఁడు సొగసును గలుగువాఁడు
లేనివాఁడును సొగసును లేనివాఁడు
నైన నాతని భక్తితో నరయుచుండు
వనిత యశమొందుఁ దా నిహపరములందు॥ 3

---

1 పతి=మగఁడు, గతి=దిక్కు, సర్వంబును=అంతయును, ముదము=ఆనందము, ఇలలోన్=భూమిలో, 2 మగువకున్=ఆడుదానికి, సేవింపవలయున్=కొలువవలెను, 3 కలిమి=సిరి, సొగసు=చక్కఁదనము, ఇహపరములందున్=ఈలోకమునందు స్వర్గలోకమందు.

గీ॥ సుగుణమును బతిభక్తియు సుందరులకుఁ
జక్కఁదనమును ధనమును సర్వభూష
ణములనఁగ నివ్వి గలిగిన నాతియనఁగ
దైవమనఁగను లేదు భేదంబుదలఁప॥ 4

గీ॥ పతికి నెదురాడకెప్పుడు నతఁడుసెప్పు
పనులు వేవేగఁ జేయుచు వలయునప్పు
డన్నపానంబులొసఁగుచు నతనియందు
భక్తిగలిగినపడతికి ముక్తిలేదె॥ 5

గీ॥ భర్తకొకవేళఁ గోపము వచ్చెనేని
దానుగినుక వహింపఁగఁదగదు పరులఁ
బరుసపుంబల్కు లెప్పుడుపలుకఁదగదు
పొరుగుటిండ్లకుఁబలుమాఱు పోవఁదగదు॥ 6

గీ॥ భర్తదగ్గఱనుండినప్పటికినొరుని
మొగముఁగనుగొని వచియింపఁదగదు గాని
మగఁడు పొరుగూరికేగు సమయమునందు
వచ్చుపెద్దలఁ బూజింపవలయుఁజుండి॥ 7

---

4 సుగుణము=మంచిగుణము, సుందరులకున్=స్త్రీలకు, సర్వభూషణములు=అన్ని యలంకారములు, నాతి=స్త్రీ, 5 ఎదురాడక=మాఱుపలుకక, వేవేగన్=త్వరగా, అన్నపానంబులు=భోజనము నీరును, ఒసఁగుచున్=ఇచ్చుచు, ముక్తి=మోక్షము. 6 కినుక=కోపము, పరులన్=ఇతరులను, పరుసపుం బల్కులు=కఠినపు మాటలు, పొరుగుటిండ్లకున్=దగ్గరనుండుగృహములకు, పలుమాఱు=పెక్కుసార్లు, 7 ఒరుని మొగము=ఇతరునిముఖము, వచియింపఁదగదు=పలుకఁగూడదు, ఏగుసమయమునందు=వెళ్లునప్పుడు.

గీ॥ ఎంతకోపంబు మగనికి హెచ్చియున్న
నంతయోరుపువలయును గాంతలకును
మగువలకు సౌఖ్యసాధన మార్గమిందు
వెదకఁగా నోర్పుకంటెను వేఱులేదు॥ 8

గీ॥ మగఁడు తా నెంతప్రీతితో మగువఁజూచు
నువిద తానంత భయభక్తులొప్ప మగని
నరయవలయును జనవిచ్చెననుచు నెత్తి
నెక్కఁగూడదు చెడుదాన నిహపరములు॥ 9

గీ॥ కర్జములు సేయునప్పుడు కార్యములను
దలఁచునెడఁ గష్టసుఖములు గలుగునపుడు
భర్తకనుగుణముగనుండ వలయుఁబడతి
భార్యయర్ధాంగియనుమాట పాడిగాఁగ॥ 10

కలిమి.

గీ॥ కలిమిగలకాలమందును గర్వపడక
దీనులగు చుట్టములను నిందింపకుండి
బీదలందును దయగల్గి ప్రీతితోడఁ
గనుచునుండెడు పడఁతి గీర్తి నివహించు॥ 11

8 ఓరుపు = శాంతము, సౌఖ్య...ర్గము = సుఖమునకు హేతువైన త్రోవ, ఇందుక = ఈలోకమందు. 9 ఉవిద = స్త్రీ, చనవు = అనురాగము, నెత్తిక = తలను, దానక = అందుచే, 10 కర్జములు = పనులు, తలఁచునెడక = ఆలోచించునప్పుడు, అనుగుణముగక = తగునట్లుగా, అర్ధాంగి = సగముశరీరము గలది, పాడి = న్యాయము, 11 గర్వపడక = తుళ్లిపడక, దీనులు = దరిద్రులు, నిందింపక = దూషింపక, బీదలు = దరిద్రులు, వహించుక = పొందును.

గీ॥ కలిమి శాశ్వతమైయుండఁ గలదటంచు
గర్వపడకుమీ యదియుండుకాలమందె
దానధర్మములను జేయఁదలఁపవలయు
దీపముండఁ నెడ నిల్లుదీర్చురీతి॥ 12

క॥ సిరి తనకబ్బినయెడ సతి
పరవనితల నిందసేయఁ బొల్పడక యనా
దరణముసేయక యేకో
దరలవలెన్ జూడవలె నుదారమనసుచేన్॥ 13

గీ॥ కరతలంబునసుండు పాదరసమువలెఁ
జలనమొందుచునుండును గలిమిగాన
నదియె శాశ్వతమనక నెమ్మదివహింప
వలయు నెప్పుడు మీరలు వనితలార! 14

గీ॥ కలిమికిని రెండుత్రోవలు గలవు తాను
గడుపునిండఁగఁ దినుటయుఁ గలుగుకొలఁది
లేనివారికిఁ బెట్టుట లేనియెడలఁ
గలిమియుండిన లేమియె కాంతలార॥ 15

---

12 శాశ్వతము=ఎల్లప్పుడు నుండునది. తా॥ దీపమున్నప్పుడే యిల్లుచక్కఁబెట్టికొన్నట్లుగా, సిరియున్నప్పుడే ధర్మముచేయవలెను, 13 అబ్బినయెడన్=కలిగినప్పుడు, పొల్పడక=ఇష్టపడక, అనాదరణము=చులకనసేయక, ఏకోదరలవలెన్=ఒక్కకడుపునఁబుట్టినవారివలె, ఉదారమనసుచేన్=గొప్పమనస్సుచే, 14 కరతలంబునన్=అరచేతిలో, చలనము=కదలిక, నెమ్మది=మంచిమనస్సు, 15 కలుగుకొలఁదిని=ఉన్నంతలో, లేనివారికి=దరిద్రులకు.

గీ॥ ధనమదంబున మత్తతఁ దాకిభర్తృ
సేవ మఱువంగరా దిక సిరినొసంగు
దేవునెడభక్తి విడనాడఁగావలవదు
పడఁతులట్లైనఁ గీర్తినిబడయఁగలరు॥ 16

ఆ॥ మనకు ధనముగలిగె ననుచును మగనికి
సలుపఁగఁ దగినయుపచారములను
సేవకులకుఁ జెప్పఁగావలవదు తామె
స్వయముగా నొనర్ప వలయుఁజుండి॥ 17

ఆ॥ కలిమి మెఱుపుఁదీగె కరణినుండును దాని
కొఱకు సంతసంబు గూడదది న
శించు కాలమందుఁ జింతయుఁగూడదు
బ్రతుకు బండికల్లువంటిది గద॥ 18

ఆ॥ అనుచుఁదలఁచి మీరలంగనలార మీ
పనులయందసడ్డపడకుఁ డేమి
కాలమొక్క రీతిగానుండదోడల
బండ్లు నోడలవ్వుబండ్లవచ్చు॥ 19

---

16 ధనమదంబునన్=ధనముగలదనుగర్వముచే, తాకి=పొంది, భర్తృసేవ=మగని కొలువు, విడనాడఁగా=విడిచి పెట్టఁగా, వలవదు=తగదు. 17 సలుపఁగద......ములను=చేయదగినసేవలను, సేవకులకున్=నౌకరులకు, ఒనర్పవలయున్=చేయవలయును, 18 నశించుకాలమందున్=పోయినప్పుడు, చింత=దుఃఖము, తా॥ బండిచక్రము మీఁదిభాగము క్రిందకు, క్రిందిభాగముమీఁదకు వచ్చినట్లుబ్రతుకు, ఒకప్పుడు మంచియవస్థను, ఒకప్పుడు చెడ్డయవస్థనుబొందును. 19 అంగనలార!=కాంతలారా!, అసడ్డ=అశ్రద్ధ, తా॥ పడవలుబండ్లమీఁదను, బండ్లుపడవలమీఁదను బోవునట్లుగా, ధనవంతులు, దరిద్రులుగా దరిద్రులు ధనవంతులుగా కాలమననుసరించియగుదురు.

ఆ॥ ధనముపూర్వపుణ్యమునఁ గల్గెనని యెంచి
పుణ్యకార్యములను బొసఁగఁజేసి
కాంతభక్తివ్రతముగా నెంచియుండుఁడీ
కాంతలార! కీర్తిగలుగు మీకు॥ 20

లేమి.

గీ॥ లేమి యదిచూడఁగా దరిలేనిజలధి
కండ్లఁగప్పెడు తుదలేని కటికచీఁక
టియును నారనికార్చిచ్చు వ్యయములేని
పాపపుంజంబు గాదెయో పడఁతులార!॥ 21

గీ॥ ఱొమ్ములోపలనాటుబాణమ్ము విడక
యుండెడుపిశాచి నదిమధ్యమందునావ
యాఁకటికిఁబుట్టినిల్లసత్యములకునికి
పట్టు దానికిసరిలేదు వనితలార॥ 22

గీ॥ దానిఁగడపంగఁ బతియందు దైవమందు
భక్తియేతక్క వేఱొక్కవలను లేదు
వారి నెల్లెడ సేవించు వనితనెపుడు
లేమి యనునది బాధింపలేదు నిజము॥ 23

20 పుణ్యకార్యములను=మంచిపనులను, కాంతభక్తి=పతిభక్తి, వ్రతము=నోము. 21. లేమి=దారిద్ర్యము, దరి...జలధి=అంతములేనిసముద్రమువంటిది, తుద...చీకటి=అంతములేనిగొప్పచీకటివంటిది, ఆరని కార్చిచ్చు=ఆరిపోవని యడవినిప్పువంటిది, వ్యయములేని పాపపుంజంబు=నాశనములేనిపాపమువంటిది. 22 బాణమ్ము=తూఁపు, పిశాచి=దయ్యము, నది...నావ=ఏటిలోనున్నపడవవంటిది, అసత్యములకు=కల్లలకు, ఉనికిపట్టు=చోటు, 23 వలను=ఉపాయము.

గీ॥ ధనముఁగోరుట సహజంబు వనితలకును
గాన ధనవంతుఁడగుభర్త గారవించుఁ
గాంత, యిదిచూడఁ బతిభక్తి గాదు లేమి
యందెపడఁతికిఁ బతిభక్తి యర్హమగును. 24

గీ॥ కలిమిలేములు గతజన్మ కర్మఫలము
లనుచుఁదలఁచి మగనిలోపమనక యతఁడు
కష్టపడి తెచ్చుదానితోఁ గాలముగడ
పెడుపతివ్రత నేమిచేసెడును లేమి॥ 25

గీ॥ భర్త దారిద్ర్యవంతుఁడై పరగినపుడు
నగల కాతని బాధింపఁ దగదు తలఁప
నెల్లభూషణములకంటె నెక్కుడగును
జుమ్మి పతిభక్తి యనుభూషణమ్ము సతికి॥ 26

గీ॥ చంద్రమతియును దమయంతి సాధ్వియైన
ద్రౌపదియు లేమివచ్చినతఱిని బతుల
తోడఁగష్టములంబడి తుదకుఁగలిమిఁ
బడసిరని వింటిమేకద? పడఁతులార॥ 27

గీ॥ కాన నవ్వారిసుగుణంబు గాంచిమీరు
లేమివచ్చినదని చింతలేకయుండి

24 సహజంబు=సైజము, గారవించుఁ=గౌరవించును, అర్హము=తగినది, 25 గత...ఫలములు=క్రిందటిజన్మమందు చేసినపనులయొక్కలాభములు, 26 దారిద్ర్యవంతుఁడు=లేనివాఁడు, బాధింపఁదగదు=వేచఁగూడదు, భూషణము=అలంకారము, 27 సాధ్వి=పతివ్రత, పడసిరి=పొందిరి, 28 భాగ్యము=ఐశ్వర్యము, సుగుణంబు=మంచిగుణము.

భర్తకెప్పుడు నెమరుగాఁ బల్కకతని
భక్తిఁజూడుఁడు దానిచే భాగ్యమబ్బు॥ 28

గీ॥ కలిమి లేనట్టియెడ బంధువులగృహంబుఁ
జేరఁగూడదు పతివీడి నారులార!
కలియొ గంజియొ యొకపూటఁ గలిగినంత
తాగి యింటనేయుండుట ధర్మమగును॥ 29

గీ॥ నారు వోసినయాతఁడు నీరువోయ
కుండునా? చీమజీవించుచుండ లేదె
లేమిమాత్రము శాశ్వతమేమి? కీర్తి
శాశ్వతముగానఁ బతిభక్తి సల్పుఁడెపుడు॥ 30

దైవ భక్తి.

గీ॥ ఎవఁడుపుట్టించు లోకంబు నెవఁడుపెంచు
నెవఁడునశియింపఁజేయు మహేశునతని
మొదలు దుదలేనివానిని సదమలమతి
భజనసేయుచునుండుఁడీ పడఁతులార?॥ 31

గీ॥ కష్టకాలంబునందును గాంతలార!
రామ! రామా! ముకుంద! నారాయణా! హ
రీ! యటంచును స్మరణముసేయనొక్క
మాఱుకష్టంబునాటదు మనసులోన॥ 32

---

29 గృహంబు = ఇల్లు, వీడి = విడిచి, ధర్మము = పాడి, 30 తా॥ పుట్టించినవాఁడు తిండిపెట్టకచంపునా? చంపఁడు. లేమిమాత్ర మెల్లప్పుడు నుండునా? ఉండదు. కీర్తి యొక్కటి, శాశ్వతము, దానికిఁబ్రయత్నింపఁదగు. 31 మహేశుఁ = ఈశ్వరుని, సదమలమతిఁ = నిర్మలమైనబుద్ధితో. 32 కష్టకాలము = ఆపత్కాలము, స్మరణము = ధ్యానము.

గీ॥ తల్లిగర్భంబులోపల నెల్లయవయ
వంబులం గల్గి భూమిపైఁ బడియుఁ బెరిఁగి
జ్ఞానముం గల్గియుంటి మెవ్వాని కరుణ
వాని భజియింపవలయును వనితలార. ॥ 33

గీ॥ కదలలేనివి మొసరంగఁ గలవి పాకఁ
గలవి పఱుగెత్తునవి యెన్నికలవు జంతు
వులును వానికి మన కేమి కలదు భేద
మొక్క జ్ఞానంబె తక్క నోయువిదలార॥ 34

గీ॥ కాన జన్మంబు వ్యర్థంబుగా నొనర్ప
కట్టి జ్ఞానంబు మనకిచ్చు నాథు మేలు
కథలనుడువుచుఁ గాలంబు గడపుఁ డట్లు
గానిచోఁ బశువులము గాఁ గామె మనము॥ 35

గీ॥ ధరణి నెవ్వాఁడు పెక్కు విధంబులయిన
జంతుజాతులఁ గల్పించి సర్వమునకుఁ
దగిన యాహారములకు నాధారములను
జేసె నా సర్వశక్తుని సేవఁ గొనుఁడు॥ 36

---

33 అవయవంబులన్ = కాళ్ళు చేతులు మొదలగు నింద్రియములను, ఎవ్వాని కరుణన్ = ఎవ్వని దయచే, 34 జ్ఞానంబు = ఎఱుక, తక్కన్ = విడిచి, 35 వ్యర్థంబుగాన్ = ప్రయోజనము లేనిదానినిగా, కథలన్ = చరిత్రలను, నుడువుచున్ = చెప్పుచు, 36 ధరణిన్ = భూమియందు, ఆహారములకున్ = భోజనములకు, ఆధారములను = ఏర్పాటులను, సర్వశక్తుని సేవన్ = అన్నిసామర్థ్యములుగల దేవుని సేవ, కొనుఁడు = గ్రహింపుఁడు.

గీ॥ భూమి యగ్నియు నాకాశమును జలంబు
గాలియును దైవమునకు నాకారములగు
నెల్లజంతువులకులోన నిమిడియుండు
నతఁడు వానికి వేఱైన యదియులేదు॥ 37

గీ॥ ఇంటనుయ్యాలలోనుండు చంటిబిడ్డ
నూర వెదకినరీతిగా నువిదలార!
మనమునంబునను ఉండు దేవుని భ్రమించి
వెదకుచుంటిమి యెల్లెడ వెఱ్ఱిచేత॥ 38

గీ॥ సముఁడుగానుండు నెవ్వఁడు సర్వమందు
నెవనికిక భక్తులమనంబె యిల్లెవండు
దీనబంధుఁడటంచుఁ గీర్తి వహించె
వాని మఱువకుఁడెప్పుడు వనితలార!॥ 39

గీ॥ ఎవని నెవ్వ రెఱుంగరో యెవ్వఁడెల్ల
వారి నెఱుఁగునో యెవనికి మారులేదో
యెవఁడు ప్రళయంబునందొక్కఁడే వెలుఁగు
నతనిఁ బరమేశుఁ దలఁపుఁడీ యబలలార!॥ 40

---

37 అగ్ని=నిప్పు, ఆకాశము=ఆకసము (బయలు,) జలంబు=నీరు, ఆకారములు=రూపములు, ఇమిడియుండును=ఇమిడియుండును, 38 ఊరక=గ్రామమునందు. భ్రమించి=భ్రాంతినొంది, ఎల్లెడ=అన్నిచోట్ల. 39 సముడు=సమానుడు, దీనబంధుఁడు=దుఃఖములవారికి, చుట్టము. 40 ఈడు=సమానుడు. ప్రళయంబునందుక=అంతయు నశించు కాలమునందు, పరమేశుక=ఈశ్వరుని, తలపుడీ=ధ్యానము చేయుడి.

గీ॥ చిన్నబీజంబునందెంత చెట్టు పెరుగు
మహిమ యెట్లుండెనో శిలామధ్యమందు
గప్ప జనియించె నెట్టులోకప్ప బ్రతుకు
నహహ దైవవిచిత్ర మేమనఁగవచ్చు॥ 41

గీ॥ ఇంటికినిం గట్టు గృహకర్త యెట్టులుండు
నెట్లు జంగమస్థావరాత్మకము నైన
సర్వలోకము నిర్మించు సర్వశక్తుఁ
డొకఁ డుండంగవలెనని యూహఁ గొనుఁడు॥ 42

గీ॥ ఎన్నిమారులు పుట్టితిమింక నెన్ని
మార్లు పుట్టంగవలయునో మనుజజన్మ
మెత్తినందుల కాజగదీశునందు
భక్తి సల్పుట జూడంగ ఫలముగాదె॥ 43

గీ॥ బాల్య యౌవన వార్ధకావస్థలందు
మరణమొందెదఁ దప్పదీమాట యెఱిఁగి
ధర్మమార్గంబునన్ బ్రవర్తనము సేయఁ
మెలఁగవలయు వివేక చిత్తంబుతోడ॥ 44

బీజంబునందెంత = విత్తులోన, మహిమ = శక్తి, శిలామధ్యమందున్ = రాతిలోన. 42 గృహకర్త = ఇల్లుకట్టువాఁడు, జంగ...కము = మనుష్యులు చెట్లు [illegible], ఐనసర్వలోకము = అయిన సమస్తప్రపంచము, నిర్మించునట్టి = [illegible], ఊహ = తలఁపు. 43 మనుజజన్మము = నరజన్మము, ఆజగదీశునందున్ = భగవంతునందు ఫలము = ప్రయోజనము. 44 బాల్య ...లందున్ = చిన్నతనము జవ్వనము ముసలితనములందు, వివేకచిత్తంబుతో = [illegible].

గురు భక్తి.

గీ॥ చదువుచెప్పెడు గురులందు సంతతంబు
భక్తి విడనాడఁగా రాదు బాలికలకుఁ
గన్న జనకునికంటెఁ దా నెన్ని రెట్లొ
గురుఁడె యధికుఁడటందురు కోవిదులును॥ 45

గీ॥ పాఠశాలల నాతఁడు పాఠములను
జెప్పువేళల శ్రద్ధతోఁ జెవి యొసంగి
వినుచుఁ జెప్పినవానిని విసుగులేక
పఠన సేయుచునుండుఁడీ బాలలార! ॥ 46

ఆ॥ కల్లలాడఁబోక గర్వింపఁగారాక
తప్పు సేయఁబోక తరుణులార!
సత్యమాడుఁ డణఁగి సంచరింపుఁడు మంచి
పనులు సేయుఁ డొజ్జపల్కులు విని॥ 47

ఆ॥ విద్యవలన మీకు వినయంబు గల్గును
దానివలన మంచితనము గల్గు
దానభర్తృభక్తి దైవభక్తియుఁ గల్గుఁ
గానఁ జదువుఁ బడసి యానవడసి॥ 48

---

45 సంతతంబు = ఎల్లప్పుడు, కోవిదులు = పండితులు. 46 శ్రద్ధతోఁ = ఆసక్తితో, పఠన = వల్లన. 47 కల్లలాడఁబోక = అసత్యమాడక, ఒజ్జ = గురువు. 48 వినయంబు = అణఁకువ, ఆన = సెలవు, పడసి = పొంది. భర్తృభక్తి = మగనియందు భక్తి.

గీ|| వినుఁడు మూఁడవతరగతి పిల్లలార!
భక్తితో మీరు గురువుల పలుకులు విని
చదువుఁడీ నీతిపద్యముల్ సదమలమతిఁ
దెలివి పతిభక్తి దైవభక్తియును గలుగ|| 49

గీ|| మొదలఁ బతిభక్తి కలిమిలేములయెడ నడ
వడియు సర్వేశ్వరునియందు భక్తి గురువు
లందు భక్తియుఁ గలిగిన యతివనీతి
వ్రాసె మల్లాది సూర్యనారాయణ కవి|| 50

---

49 సదమలమతిఁ = మంచిబుద్ధిచేఁ. 50 తా|| పతిభక్తి, కలిమిలేములయందు నడచుకొనువిధము, దేవునియందు, గురువునందు భక్తి, అను నయిదు భాగములచే వ్రాసెను.

శ్రీవిక్టోరియాచక్రవర్తినీచరిత్రము.

4 వ తరగతి బాలికలకుఁ బద్యములు.

వ॥ హిందూదేశము నేలిన చక్రవర్తులలో నెవ్వరు నిన్నాళ్లు రాజ్యం
బు చేయలేదని ప్రజలానందించున ట్లేకచ్ఛత్రంబుగా మన
హిందూదేశముఁ బాలించిన శ్రీవిక్టోరియా మహాచక్రవ
ర్తినిని, కెంటుప్రభువుగారికి విక్టోరియామేరీ లూయిసా ప్ర
భ్వియందు 1819 వ సంవత్సరము మెయి నెల 24 వ తే
దిని తెల్లవారుజామున సూర్యోదయంబగు నట్టియెడ.—

గీ॥ మంచివారినిఁ బ్రోవ దుర్మార్గజనుల
శిక్షణమొనర్పఁ బుట్టుకఁ జెందినట్టి
దైవమేయన వాని తేజోవిశేష
మొప్ప జన్మించె నానందమొంద జనులు॥ 1

వ॥ అట్లు పుట్టి నానాట శుక్లపక్ష చంద్రకలఁబోలి పెరిగి యై
దేండ్లు వచ్చినది మొదలుగా, నియతకాలంబున నాయా
యుపాధ్యాయులయొద్దఁ దన్ని యానతిచొప్పున విద్యాభ్యా
సంబు చేయుచు.

వ॥ రాజ్యంబు=ఏలుబడి, ఏకచ్ఛత్రంబుగాన్=ఒక్క గొడుగు కల్గునట్లుగా, సూర్యోదయంబు=ప్రొద్దుపొడుపు. 1 దుర్మార్గజనులన్=చెడ్డవారిని, శిక్షణము=దండనము, ఒనర్పన్=చేయుటకు. తేజోవిశేషము=కాంతియొక్క యతిశయము, జన్మించెన్=పుట్టెను. తా॥ మంచివారిని రక్షించుటకు, చెడ్డవారిని శిక్షించుటకుఁ బుట్టిన భగవంతుఁడే యనునట్లు రాణి యుండెను. వ॥ శుక్లపక్షచంద్రకలఁబోలి=శుక్లపక్షమందలి చంద్రుని రేఖవలెనే, నియతకాలంబునన్=ఏర్పడిన సమయమందు, ఉపాధ్యాయులు=చదువుచెప్పువారు. ఆనతి=ఆజ్ఞ. విద్యాభ్యాసంబు=చదువు నేర్చుకొనుట.

గీ॥ గ్రీకుభాషయు లాటిని యింగ్లీషు ఫ్రెంచి
యను నిట్టివియు జర్మనీయనెడు నాఱు
భాషలను గణితశాస్త్రము పరమధర్మ
శాస్త్రమును గానవిద్యయుం జదివె నేర్చె॥ 2

వ॥ ఇట్లు విద్యాభ్యాసంబొనర్చుచుఁ జిన్నదనంబుననె యధిక నయాదరంబుగాఁగ వర్తించుచుఁ బ్రతిదినము తాను బండిలోఁగాని నడకనుగాని పురవిహారంబు సలుపుచు నడుమ నడుమ—

గీ॥ బొమ్మలం జెప్పికొనుటకై యమ్మయిచ్చు
ధనము నపుడెల్ల బీదలకును నొసంగు
నహహ సుగుణంబులేమని యనఁగవచ్చుఁ
బువ్వు పుట్టుచు గంధంబుఁ బొసఁగుఁగాదె॥ 3

వ॥ ఇట్లు రాజ్ఞీచిహ్నములం జూపుచుఁ బెరిగి పండ్రెండేండ్లు వచ్చినతఱి నొకనాఁడు తనకు రాఁబోవు మహారాజ్ఞీస్థానము నెఱుఁగురించి తనతల్లితో నాలోచించిన యుపాధ్యాయుఁడు వ్రాసి తాను జదువుకొను పుస్తకములోఁ బెట్టిన రాజకుటుంబమునొక్క వంశవృక్షముగల కాగితమును దన నియత

---

2 పరమ...శాస్త్రము = మంచి నీతివిద్యను, గానవిద్య = సంగీతము.
వ॥ పురవిహారము = నగరమందు సంచారము (అనివాఁగ) 3 నడుమా ఽకా = తోఁవలో. గంధంబు = పరిమళము, పొసఁగుఁ = ఇచ్చును.
వ॥ రాజ్ఞీచిహ్నములన్ = ఏలికచిన్నెలను, స్థానము = పదవి, ఉపాధ్యాయు = చదువుచెప్పునట్టి యాతఁడు, రాజకుటుంబము = రాచవంశము, వంశవృక్షము = కులమందలి మగవారిక్రమము.

కాలంబునఁ జూచి చదివి యిది యేమని యుపాధ్యాయి
నడిగి తెలిసికొని గర్వపడక యామెతో—

గీ॥ నీవుచెప్పినరీతిగా నీతివిద్య
నభ్యసించెద నడవడియందు నెపుడు
పాడిదప్పను సత్యమే పలుకుచుందు
యోగ్యతను గంచుననుచుఁ దా నూఁది పలికె॥ 4

గీ॥ మఱియుఁ దల్లికి గుర్వికి మాఱుపలుక
కెప్పుడు నసత్యమాడక యెల్లయెడల
విద్యలన్ నేర్చికొనుచు వివేకమొప్ప
జరపె విక్టోరియా రాణి శైశవదశ॥ 5

వ॥ పిదప 18 సంవత్సరముల ప్రాయము నొందిన యామె తన తండ్రివంశమునఁ బురుషులు లేకపోవుటచే తానే రాజ్యభారము వహింప 1838 వ సంవత్సరము జూను నెల 28 వ తేదీని దివ్యమహోత్సవంబునఁ బట్టాభిషిక్తయై కిరీటధారణంబు చేసి రాజ్యంబు నిర్వహించుచు నొకటి రెండేండ్లు గడపి వివాహ కౌతూహలయై.

---

4 అభ్యసించెదన్ = నేర్చుకొనెదను, సత్యము = నిజము, యోగ్యతను = మంచితనమును, ఊఁది = ఒత్తి. 5 గుర్వికిన్ = చదువుచెప్పుదానికి, మాఱుపలుకక = ఎదురాడక, వివేకము = తెలివి, శైశవదశన్ = చిన్నతనమును. వ॥ పురుషులు = మగవారు, రాజ్యభారము = ప్రభుత్వము యొక్క పనులు, దివ్యమహోత్సవంబునన్ = మంచివేడుకతో, కిరీటధారణంబు = కిరీటము తాల్చుటను, నిర్వహించుచున్ = చేయుచు, వివాహ...లయై = పెండ్లియందు వేడుకకలదియై.

చ॥ తనకును బాల్యమందె మదిఁదాకినవానిని విద్యలెల్లనే
ర్చినయతనిన్ మనోహరశరీరుని ధీరుని మేనమామకుం
దనయునిఁ బెండ్లిచేసికొన ధార్మికమంత్రిసభాంతరాళమం
దునతనకోర్కి చెప్పి మదితొందరఁ జెందననుజ్ఞఁ జెందియున్॥

వ॥ తరువాత 1840 వ సంవత్సరము ఫిబ్రవరి నెల 10 వ నా
డాల్బర్టు నామంబుగల యాప్రభువరుని వారి దేవాలయం
బున సమస్త మంత్రిజనమధ్యంబున మహోత్సవంబుతోఁ
బెండ్లియాడె.

గీ॥ సర్వదేశంబు నేలెడు సార్వభౌమి
ననెడు గర్వంబు కొంచెమే నాత్మలేక
దైవసాక్షికముగ నేను ధర్మవిభుని
కనుగుణంబుగ నడచెద ననుచుఁ బలికె॥ 7

వ॥ ఇట్లు యథోక్తముగాఁ బెండ్లియైన పిదప నప్పతివ్రతా
మణి——

---

6 బాల్యమందున్ = చిన్నఁదనమందు, మనోహరశరీరుని = సొగసైన మేనుగలవానిని, ధార్మిక...రాళమందు = న్యాయమును జెప్పుమంత్రులసభలో అనుజ్ఞ = అంగీకారము. వ॥ దేవాలయంబునన్ = గుడిలో 7 సార్వభౌమిని = దేశమంతయు నేలుదానను, దైవసాక్షికముగన్ = దేవుఁడుసాక్షిగా, ధర్మవిభునికిన్ = మగనికి, అనుగుణంబుగన్ = తగునట్లు, పతివ్రతామణి = పతివ్రతలలో శ్రేష్ఠురాలు, ఆత్మన్ = మనస్సునందు.

గీ॥ రాజ్యభారంబునొకయెత్తు రమణునందు
భక్తియొకయెత్తు గాఁబూచిపతిని స్వల్ప
కాలమునగౌరవార్హునిఁ గానొనర్చె
దేశమంతెల్లనతనికీర్తియు వెలుంగ॥ 8

గీ॥ రాజ్యతంత్రంబులందైన రాణియతఁడు
సత్యవాది యటంచునిశ్చయమువడసి
యతని యాలోచనంబునే యనుసరించి
పోవుచుండును జనులు సంమోదమొంద॥ 9

గీ॥ అతనిమాటకు నెపు డెదురాడఁబోక
యతని నొకనిముసము విడనాడలేక
యతనిసగమేనురీతిగా నామెయుండె
భార్యయర్థాంగి యనుమాట పాడిగాఁగ॥ 10

గీ॥ తనదుప్రాణంబుదీయంగఁ దలఁచునట్టి
దుష్టబుద్ధులఁ బెక్కండ్ర దూరదేశ
మందునివసింప నియమించె నందునొక్క
దుష్టునైననుజంపంగ నిష్టపడక॥ 11

---

8 రాజ్యభారంబున్=ప్రభుత్వము యొక్క బరువును, రమణునందున్=మగనియందు, స్వల్పకాలమునన్=కొంచెము కాలములో, గౌరవార్హునిఁగాన్=గౌరవింపఁదగినవానినిఁగా, ఒనర్చెన్=చేసెను. 9 రాజ్యతంత్రంబులందున్=రాచ పనులయందు, సత్యవాది=నిజముచెప్పువాఁడు, సంమోదము=ఆనందము, 10 అతని...రీతిగా=మగనియొక్క సగముశరీరమువలె, అర్ధాంగి,=సగముశరీరముగలది, 11 దుష్టబుద్ధులన్=చెడుబుద్ధిగలవారిని, నియమించెన్=ఏర్పాటుచేసెను.

గీ॥ పాపుఁడైతన్నుఁ జంపఁ దుపాకిఁగాల్చి
మరణదండనవిధి నొందు మనుజుఁడొకఁడు
మూర్ఛపడెనని విని జాలిఁ బొందియామె
వానివిడిపించి పరదేశవాసిఁ జేసె॥ 12

గీ॥ సర్వమునరత్నగర్భకు సాటియైన
సువతి విక్టోరియారాణిసుతులనల్వు
రను కుమార్తెలనైదుగురినిఁ గనె నవ
రత్నములపోలిక మనోహరత్వమొంద॥ 13

గీ॥ రాజ్ఞినను గర్వమును జెంద రాకపాల
దాదులెందఱునుండినఁ దానె పాల
నిచ్చి తనబిడ్డలను బెంచె నెలమితోడ
మనధనాఢ్యులభార్యల మాడ్కిఁ గాక॥ 14

గీ॥ పిల్లలను బెంచుటకుఁ దగుఁదల్లియనఁగ
నామెనున్నఁగ వర్ణించి యవలఁజెప్ప
వలెను లోకంబునందలి వనితలందు
నామెవలె శాంతసతి యుండినట్టులైన॥ 15

---

12 మరణదండనవిధిఁ=ఉరిశిక్షను, మనుజుఁడు=మనుష్యుఁడు, పరదేశవాసిన్=ఇతరదేశమందుండు వానినిఁగా. 13 సర్వమునన్=అన్నిటిలో, రత్నగర్భకున్=భూమికి, సువతి=మంచిదంతములుగలరాణి, సుతులన్=కొడుకులను, మనోహరత్వము=ఇంపు. 14 ధనాఢ్యులు=ధనముచేఁగొప్పవారు. 15 అవలన్=పైని, శాంతసతి=ఓర్పుగలపతివ్రత.

గీ॥ రాజ్యకార్యంబులందు నశ్రద్ధవడక
మెంతపనియున్నఁ జేయుచు నంతచదువు
చెప్పువారున్నఁ దీరినయప్పుడెల్ల
విద్య నేర్పుచునుండును బిల్లలకును॥ 16

గీ॥ మహితరాజ్యంబు గలదనిమదము గలిగి
జనులసేమంబునందు నసడ్డవడక
తనకుఁబుట్టిన వారికంటెనుమహాను
రాగమునఁ జూచుచుండెను రాష్ట్రజనుల॥ 17

గీ॥ బీదలకుటీరములకును బ్రేమవెడలి
బాలురకురోగులకుఁ బెద్దవారికాట
వస్తువులనౌషధముల దుప్పటులనిచ్చి
వచ్చుటయె యామె దయకానవాలుసుండి॥ 18

గీ॥ అల్పధనమున గర్వించు నతివలవలె
నర్థహీనల గృహముల కరిగివారిఁ
బలుకరించుట తప్పని తలఁపకామె
యరిగి యవ్వారి సేమంబు నరయుచుండు॥ 19

---

16 అశ్రద్ధపడక = అలసపడక, చదువుచెప్పువారున్నన్ = గురువులున్నను 17 మహితరాజ్యంబు = గొప్పప్రభుత్వము, మదము = మస్తత, జనుల సేమంబునందున్ = నరులబాగునందు, మహానురాగమున్ = మిక్కిలిప్రీతితో, 18 కుటీరములకున్ = చిన్నయిండ్లకు, ప్రేమన్ = అనురాగముతో, వెడలి = వెళ్లి, 19 అర్థ...హీనలకున్ = పేదరాండ్రయిండ్లకు, సేమంబు = క్షేమమును.

గీ॥ కష్టమెంతటివారికిఁ గలుగునేడు
పలుకు నిజమనుటకు నామె భర్తనాల
గవసుతుఁడు మృతులవుట యుదాహరణము
వీనికంటెను దుఃఖముల్ వేలుగలవె॥ 20

గీ॥ అకట! యామె వైధవ్య మనెడుజలధి
బుత్రశోకంబు ననుసుడి మునిఁగిపోయి
తల్లి మొదలగు నాప్తబాంధవులచావు
లనెడు కెరటంబులంబడి యరిగియరిగి॥ 21

గీ॥ ఎట్టులో ధైర్య మనునావ నెక్కి దరికి
వచ్చి తనదుఃఖములకంటెఁ బ్రజలదుఃఖ
ములకు మిక్కిలి యడలునా ముదితకంటె
దీనులంగావ వేఱొక్క దేవుఁడగునె॥ 22

గీ॥ బొగ్గుగనిత్రవ్వ నెడఁజచ్చి పోవుజనుల
తల్లులకు భార్యలకును దాఁ దంతివార్త
లంపి వేలకొలంది ద్రవ్యంబు నంపు
నామెయే దీన బంధురాలగుటనిజము॥ 23

---

20 మృతులు=చచ్చినవారు, ఔట=అగుట, ఉదాహరణము=దృష్టాంతము, దుఃఖముల్=కష్టములు. 21 వైధవ్య...లధిన్=మగఁడులేకపోవుటయనుసముద్రములో, పుత్రశోకంబు=కుమారుఁడు పోవుటవల్లనదుఃఖము, ఆప్తబాంధవులు=ఇష్టులైనబంధువులయొక్క, అరిగియరిగి=పోయి, పోయి. 22 నావన్=పడవను, దరికిన్=ఒడ్డునకు, అడలునాముదిత=విచారించునట్టియారాణి, దీనులన్=పీడితులను. 23 తంతివార్తలు, తీగెజాబులను.

గీ॥ ఇతరధనమునకెప్పు డపేక్షపడని
దనుచుఁ జెప్పెదు నామె యోగ్యత నొకండు
చచ్చునెడ వ్రాసినట్టి లక్షల కొలంది
ధనము త్రికరణశుద్ధి వద్దనినుడువుట॥ 24

గీ॥ తనదు పేరున్న దేశమంతటను గలహ
మెవ్వరికి లేకయుండఁగ నేలుచుండి
పులియు మేఁకయు నొకచోట జలము త్రాగు
నట్లు గాఁ జేసెఁ గాదె రాజ్యంబు నామె॥ 25

గీ॥ రషియనేలెడు రారాజు క్రైస్తవులను
బాధపెట్టెడు తురకలవధ నెపమునఁ
డర్కీదేశము చేకొనుట కునుమీఁదఁ
గ్రమముగా నిండియాలోనఁ గాలిడుటకు॥ 26

గీ॥ కపటపుఁదలంపుచేఁ దురుష్కపతిమీఁద
దండయాత్ర వెడలిన వార్తకునురాణి
నిజముగనుఁ గొనుచుఁ దనసైనికుల నెల్లఁ
బంపి పోరాట నోడించె వానినపుడు॥ 27

---

24 ఇతరధనమునకుఁ = ఒరులద్రవ్యమునకు, అపేక్షపడనది = కోరనియది, త్రికరణశుద్ధిఁ = మనోవాక్కాయశుద్ధిచే, నుడువుట = చెప్పుట. 25 కలహము = విరోధము. 26 రారాజు = రాజులకురాజు, తుర...పమునన్ = తురకలను జంపుటయనుమిషచే. 27 కప...లంపుచేఁ = చెడ్డయూహచే, దండయాత్ర = యుద్ధప్రయాణము, సైనికులఁ = భటులను, పోరాటఁ = యుద్ధమునందు.

గీ॥ ఎచట ధర్మంబుగలుగునో యచట „జయము
గలుగుననుటకుఁ దనసైనికులనుజంపు
నట్టి బంగాళి సేనలఁ బట్టఁజేసి
యామె యణఁగించుటయె యిందుదాహరణము॥ 28

గీ॥ మఱియు నెవ్వరికెవరికే మతములుండు
వారువానిని వదలంగ వలదు మా మ
తంబునంగలియుటయు మా తలఁపుగాద
టంచు వచియించె రాణి మహోదరమున॥ 29

గీ॥ తాను రాజ్యంబునకువచ్చు తరుణమందె
మంత్రి యిచ్చిన సైనికమరణము గల
పత్రికంజూచి కన్నీరు వాఱ దాని
సైనికుమియింపఁ బడెనని వ్రాసెఁగాదె॥ 30

గీ॥ ట్రాన్సువాలు రణంబు జరగెడునప్డు
సైనికులనెల్ల మిగులఁ బ్రోత్సాహ పఱచి
పర మహీశులగుండెలు పగులునట్లు
జయము వడసెను దామహోత్సాహ మొప్ప॥ 31

---

28 తా॥ న్యాయమెక్కడ నుండునో జయమక్కడఁ గలుగు ననుటకు, రాణి, తన సేనమీఁద నెదుర్కొనిన బంగాళీ సేనలను బట్టించి చంపించుటయే యిందు దృష్టాంతము 29 మహోదరమునన్ = మిక్కిలి ప్రేమతో 30 వచ్చుతరుణమందె = వచ్చినవెంటనె, సైనికమరణము = భటుని చావు, పత్రికన్ = కాగితమును. 31 రణంబు = యుద్ధము, పరమహీశుల = శత్రురాజులయొక్క, జయము = గెల్పు.

(౩౪). చక్రవర్తిని గారు మన దేశమునకుఁ జేసిన యుపయోగములు.

గీ॥ దేశమందుండునదుల బంధింపఁజేసె
నానకట్టలఁ గట్టించి యన్నిదెసలఁ
బ్రజలకుం బంటకుపయోగ పడెడురీతిఁ
గాల్వలందఱివ్వఁ జేసెనాకారణమున॥ 32

సీ॥ చౌటిచేమునుఁగు నిస్సారపు నేలలు
సన్నధాన్యముపండఁ జాలియుండెఁ
దుంగమొలచులకును దొంగయైయొప్పెడు
భూమినిఫలవృక్షములు జెలంగెఁ
బులులు వాసముచేయు పొదలుగల్గెడు భూమి
రెండుపంటలు పండు రీతినుండె
నుప్పునఁబండని యూసరక్షేత్రముల్
చెఱకులుపెఱిగెడు చేలనొప్పె॥

గీ॥ రాచపన్నెన్నఁ జెల్లఁగ రానిమాన్య
ములు కుటుంబంబులంబ్రోవఁ గలుగు పైక
మిచ్చునంతటి యవియయ్యె నిలకురత్న
గర్భయనునామ మర్థయుక్తంబునయ్యె॥ 33

---

32 బంధింపజేసెన్ = కట్టించెను, అన్నిదెసలన్ = ఎల్ల దిక్కులను.
33 నిస్సారపు నేలలు = బలములేని భూములు, ఊసరక్షేత్రముల్ = పఱ్ఱనేలలు, మాన్యములు = భూములు, అర్థయుక్తము = ప్రయోజనముతోఁగూడినది.

సీ॥ మెఱుపుదివ్వెలకంటెఁ మిఱుమిట్లు గొనునట్టు
తెల్లదిక్కులయందు నేపుమీఱె
నొకదినంబుననూఱు యోజనంబులు పోవు
పొగబండ్లు లూరూరఁ బోవుచుండెఁ
బరదేశవార్తలఁ బదినిముసములకుఁ
దెచ్చెడుతీగెలు హెచ్చియుండెఁ
బట్టణంబులనీటి బాధలేకుండఁగ
నమర్చియుండ్లకు జల యంత్రముండె

గీ॥ ధర్మ వైద్యంబుచేసెడు స్థానములును
జాబులం గొనితెచ్చెడు స్థానములును
సకల జాతులవారికిఁ జదువు నేర్పు
పాఠశాలలు నెల్లెడఁ బెరిగియుండె॥ 34

గీ॥ పయనమన నెప్పె పుట్టించు బాటలెల్లఁ
బాలుపడఁబోసి యొత్తంగఁ జాలియుండె
నదుల దాటంగ భయమిచ్చు నావలడఁగి
యెల్లతావులను బొగయోడ లేపుమీఱె॥ 35

---

34 [illegible] యోజనంబులు = ఆమడలు, పరదేశవార్తలు = [illegible] సమాచారములు, తీగెలు = (తంతి గాలిఫు) జలయంత్రము = [illegible], బాటలు = త్రోవలు, నావలు = పడవలు.

గీ॥ మూఁడుపైసల కర్మపై ముఖ్యమైన
సంగతులవ్రాసి యెల్లదేశముల కనుపఁ
దగినజాబుల చోటులంతటనుగల్గి
యుండెజనులకు నత్యుపయోగమునను॥ 36

గీ॥ బాలురకు హూణవిద్యన పారశక్తి
గలుగఁగా నన్యవిద్యలఁ గఱపఁబాఠ
శాలలెల్లెడ వ్యాపించె సర్వజనులు
చదువుచుండిరి జ్ఞానంబు గుమరనిపుడు॥ 37

గీ॥ సతులకున్విద్య రామినష్టంబు నెఱిఁగి
జాలివడి రాణి తనదు దేశంబునుండి
బాలికావిద్య యనుకల్పపాదపంబు
బీజముల నంపియుంచటకుఁ బ్రీతితోడ॥ 38

గీ॥ ఎల్లయూళులఁ జల్లించి మొలచువాని
మొలకలనుబెంచఁగా వేల కొలఁదిధనము
సంచులను వెచ్చపెట్టుచు స్వల్పకాల
మందెనభివృద్ధికిందెచ్చె నమితకరుణ॥ 39

---

36 అనుపఁగ = పంపుటకు, అత్యుపయోగముగ = మిక్కిలి యుపకారముగా, 37 హూణవిద్యఁగ = ఇంగ్లీషునందు. అపారశక్తి = అంతములేనిసామర్థ్యము, 38 బీజములను = విత్తనములను, 39 వెచ్చపెట్టుచు = ఖర్చుపెట్టుచు, అమితకరుణఁగ = మిక్కిలిదయచే.

సీ॥ కన్నెలకును విద్యఁ గఱపు వేతనముల
నిచ్చియొజ్జలనుంచె నిండ్లకరిగి
యబ్బాలికలఁగొని యరుదేర నిత్యంబు
పరిచారికలను నేర్పఱిచె మఱియు
బహువిధంబులఁ గుట్టుపనికత్తెలను బెట్టి
కుట్టు నేర్పించు నా గుణవతులకు
వారియాటలకు విహారస్థలంబుల
నుయ్యాలలను గూర్చె యోగ్యముగను

గీ॥ ఏటికొకసారి సేయుపరీక్షలోఁ గృ
తార్థతం జెందు కన్నెల కఖిలభూష
ణములఁ బుస్తకములనంబరములనీయఁ
జేసె నేర్పాటు లహహ యీ చిత్రమేమి? ॥ 40

గీ॥ ఒక్కకానియుఁ జదివెడునువిదలకును
వ్యయము లేకుండఁగాఁ జేసి యధిక పాఠ
శాలలెల్లెడఁ బెట్టించుసతి మహోప
కారిణిన్ రాణి నుతియింపఁ గాఁదరంబె॥ 41

40 కఱపన్=నేర్పుటకు, వేతనములన్=జీతములను, కొని యరుదేరన్=తీసికొనివచ్చుటకు, విహార స్థలంబులన్=ఆడుకొను చోటులను, యోగ్యముగన్=తగునట్లుగా, కృతార్థతన్=చేయఁబడిన ప్రయోజనము గలుగుటను, అంబరములన్=వస్త్రములను, 41 ఉవిదలకున్=స్త్రీలకు, వ్యయము=వెచ్చము, మహోపకారిణిన్=గొప్ప మేలుజేయు దానిని, నుతియింపన్=పొగడఁగా, తరంబె=శక్యమా ?.

గీ॥ తొంటివారికి నెంతగాఁ దోఁచ లేదొ
యంత ప్రియమగునట్లుగ నందఱకును
గాంతలకుఁ దెల్వి వినయంబు గలుగునట్టు
లంతకంతకు స్త్రీవిద్య యధికమయ్యె॥ 42

గీ॥ దీని మూలముగా నిప్పు దేశమందు
నతివలకుఁ బాడుసాహస మణఁగిపోయె
సమసి పోయిన వాదు రాచారములును
శుచియు మతియును ధృతియును శోభఁ జెందె॥ 43

చ॥ అఱువదినాలుగేండ్లు రవియస్తముఁ జెందని రాజ్యమందు నే
కొఱఁతయు లేకభూజనులకున్ సుఖవృత్తులఁ గూర్చుచుండి చె
చ్చెఱఁదన రాజ్యమభ్యుదయ సిద్ధిగఁ జేసియు ధర్మమార్గమే
ర్పఱచిన రాణి పుత్రులను బౌత్రులఁ గూఁతులపుత్ర పౌత్రులన్॥

---

42 తొంటివారికిన్ = మునుపటివారికి, ప్రియము = ఇష్టము, 43 అతివలకున్ = స్త్రీలకు, పాడుసాహసము = చెడ్డచొరవ, సమసిపోయినవి = నశించిపోయినవి, ధృతి = ధైర్యము, 44 రవి = సూర్యుఁడు, అస్తముఁజెందని రాజ్యమందు = [illegible] రాజ్యమందు, సుఖవృత్తులన్ = మంచిస్థితులను, చెచ్చెఱన్ = [illegible]ముగా, అభ్యుదయసిద్ధిగన్ = వృద్ధిపొందునట్లుగా, పౌత్రులన్ = మనుమలను.

వ॥ పడసి యానందంబునం జూచికొనుచు 1901 వ సంవత్స
రంబున మన యాధునిక చక్రవర్తులగు నెడ్వర్డు చక్రవర్తి
గారికి రాజ్యభారం బొసంగి సకల సంపత్సమృద్ధంబగు
కాలంబున సహస్రమాస జీవినియయ్యు లోకైక పూజ్యు
రాలును సకల జనోపకారిణియు నగు శ్రీ విక్టోరియా
చక్రవర్తిని, కాలధర్మంబు నొందినదని చెప్పుటయు వినుట
యు విచారకారణంబైన నామె శాశ్వతకీర్తి శరీరంబున
జీవించి యున్నదనియే సంతసింపందగును. మఱియు నీకా
రణంబున 45

గీ॥ తనువు శాశ్వతమనినమ్మఁ దగదుకీర్తి
శాశ్వతముగాన దానికి సడ్డ వదుఁడు
ఎంతవారికిఁ గష్టంబు లేనిమరణ
మేనిఁదప్పదు రాణియె యిందుఁదెలువు॥ 46

ఆ॥ కాన సుదతులార! కాంచివిక్టోరియా
రాణిగుణములిందు శ్రద్ధతోడ
భర్తృ భక్తి సత్య పరిపాలనంబును
గర్వపడమిఁ జెందఁ గాఁదగుఁగద॥ 47

వ॥ ఆధునిక చక్రవర్తులు=ఇప్పటి ప్రభువుగారు, సకల...కాలంబున=అన్నిసంపదలతోఁగూడిన సమయంబున, సహస్ర...విని=వేయినెలలు బ్రతికినది, కాలధర్మంబున=మరణమును, విచారకారణంబు=దుఃఖహేతువు, 45 తనువు=దేహము, తెలువు=మార్గము. 46 తా॥ కాబట్టి, ఓకాంతలారా! ఈగ్రంథమునందు, రాణిగారిమంచిగుణములను చదివి పతిభక్తి, నిజముచెప్పుట, గర్వములేకుండుట, యీగుణములను మీరు నేర్చుకొనఁదగును.

ఆ॥ ఈమెతనయుఁడిప్పు డేలుచుండెను భూమిఁ
దల్లివలెనె మిగుల ధర్మముగను
దల్లికంటెమిగుల దార్ఢ్యంబు నాయువు
నితనికిచ్చుఁగాత యీశ్వరుండు॥ 48

క॥ పందొమ్మిది వందలమూఁ
డుందగ వర్షములు క్రీస్తు డుంబుట్టురచిం
చెందరుణి ధర్మబోధిని
సుందరముగ సూర్యశాస్త్రి సులభపుశైలిన్॥ 49

శ్రీ. పరమపవిత్ర హరితసగోత్ర మల్లాద్యన్వయ
ప్రకాశక రామస్వామి శాస్త్రి పౌత్రుండును
శ్రీ రామావధాని పుత్రుండునగు సూర్య
నారాయణ శాస్త్రిచే రచింపఁ
బడిన స్త్రీధర్మ బోధిని

సమాప్తము.

శ్రీ శ్రీ శ్రీ

---

47 తనయుఁడు = కొడుకు, దార్ఢ్యంబు = బలమును, ఆయువు = ఆయుర్దాయమును.

ERRATA.

Pge.	Line.				
Preface.	12	*for*	'unrivalled alone'	*read*	'unrivalled and alone.'
6	20	,,	స్నేహముతో	,,	ప్రీతితో
7	21	,,	ఎరగవలయునన్	,,	ఎఱగవలయున్
,,	23	,,	వస్తులను	,,	వస్తువులను
11	5	,,	తోడబుట్లువు	,,	తోడబుట్టువు
30	4	,,	మెరి	,,	మేరి
31	2	,,	నిహాటియు	,,	నిటాలియన్